Reg. No. 1118.

Founder: K. NAGESWARA RAO

ఆంధ్రపత్రిక

విడిపత్రిక అణా.

Editor: S. SAMBHU PRASAD.

Vol. 29. * ANDHRA PATRIKA, MADRAS, TUESDAY, 6-10-42 * No. 173

పత్రికలపై నిర్బంధములతొలగించవలెను

ప్రకటనపూర్వము పరిశీలన ఉండరాదు

బొంబయి పత్రికా సంపాదకుల సభా తీర్మానములు

శ్రీ కే. శ్రీనివాసగారి అధ్యక్షోపన్యాసము

బొంబయి, అక్టోబరు 5:—

"పత్రికారచయితృవృత్తి ప్రతిష్ఠకు భంగకరమైనట్టి గాని, బాధ్యతతో పత్రికలను నిర్వహించటానికి ప్రతిబంధకంగా ఉండేట్టిగాని సూచన లేవైనా ప్రభుత్వంవారు చేసినట్లయితే వాటికి యిష్టపడి లొంగిఉంటామనేమాట కల్ల" అంటూ హిందూ సంపాదకులు నేడిచట సమావేశమైన అ. భా. పత్రికా సంపాదకసభ కధ్యక్షతవహించి తమ యుపన్యాసమున నుడివిరి.

అఖిలభారత పత్రికల సంపాదకుల మహాసభ రెండవ సమావేశము నేడిక్కడ మహాసభ అధ్యక్షుడున్ను మదరాసు హిందూపత్రిక సంపాదకుడు అయిన కే. శ్రీనివాసంగారి అధ్యక్షతకింద ప్రారంభమయింది.

అన్ని రాష్ట్రముల నుంచిన్నీ సుమారు 100 మంది సంపాదకులు సభకు వచ్చారు.

హార్నిమనుగారి స్వాగతోపన్యాసము

సన్మానసంఘాధ్యక్షుడు బి. జి. హార్నిమనుగారు సభకు వచ్చినవారి కందరికిన్ని స్వాగతమిస్తూ యీలాగు చెప్పారు:—

"వార్తలను ముందుగా పరిశీలనచేసేపద్ధతికి నేను ప్రతికూలుడనే గాని మొత్తముమీద పత్రికలసలహాపద్ధతి సంతృప్తికరంగానే పని చేస్తూవుంది. కొన్ని రాష్ట్రములలో మాత్రమిది సరిగా పనిచేయుటలేదు. ఈ యేర్పాటులు తమకు సరుపాయకరముగా వున్నంత కాలమువరకుమాత్రమే దొరతనమువారు వీనిని సాగ్గని చ్చినట్లు కనబడుతున్నది. ఈ ఒడంబడిక షరతులను ప్రభుత్వాధికారులు యెక్కడనున్ను యెన్నడున్ను రద్దు చేయకుండునట్లు తగిన యేర్పాటులు నన్నిటిని చేయుట దేశంలో అన్ని పత్రికలవారికిన్ని ముఖ్యకర్తవ్యమై వున్నది. ప్రతిక్రియ చేయుటకు పత్రికలకు ప్రజల అనుమతి న్ని అధికారమున్ను కూడా వున్నాయి. వార్తలను ప్రకటించకుండా చేయుటకు దొరతనమువారికిన్నీ, పత్రికలవారికిన్నీ కూడా సామర్థ్యము వున్నది. దొరతనంవారి వార్తలను ప్రచారమును తమ పత్రికలలో ప్రకటించకుండుటకు పత్రికలసంపాదకులు సమర్థులుగానే వున్నారు.

ఇండియా దొరతనంవారి హోము శెక్రటరీ సర్ రిచర్డ్ టాటనుహాంగారు స్టేటుకౌన్సిలులో చేసిన వుపన్యాసంలో దొరతనంవారి దృక్పథమును గురించి అతడు తెలిపిన అంశములనుబట్టి చూస్తే దొరతనమువారు తమ బాధ్యతలను పూర్తిగా పరిత్యజించినట్టే కనబడింది. ఇది మిక్కిలి అపఖ్యాతికరము. ఢిల్లీలో స్థాయి సంఘంవారికిన్ని, దొరతనంవారికిన్ని జరిగిన సమాధానములోని షరతులను దొరతనంవారు పూర్తిగా నిరాకరించారు. ఇండియా దొరతనంవారున్ను చాలా రాష్ట్రాలలో రాష్ట్రీయ దొరతనములవారున్ను వాటిని స్పష్టంగా వుల్లంఘించారు.

శత్రువులకు వుపకరించే వార్తలను పరిశీలించుట అవసరమే.. అని పత్రికలవారు కూడా సర్తించారు. జర్మనీ ప్రభుత్వంవారి అధీనంలోవున్న దేశాలలో జర్మనీ దొరతనంవారమట జరుపుతున్న నిరోధములవంటి నిరోధములనే యిప్పుడు యిండియాలో బ్రిటను దొరతనమువారు కూడా అమలు జరుపుతున్నారు. వీటి విషయంలో తమ హక్కులను వదలుకొనుటకు పత్రికలవారంగీకరించగూడదు. పత్రికలవారు వీటిని ప్రతిఘటించవలెను."

శ్రీనివాసంగారి అధ్యక్షోపన్యాసం

తరువాత అధ్యక్షుడు కే. శ్రీనివాసంగారు తన ప్రారంభోపన్యాసంలో ఈలాగు చెప్పారు:—

"ఈ సంస్థను యేర్పరుచుటకు కారణమైన పరిస్థితులున్ను దరిమిలాను ఈ స్థాయి సంఘంవారు చేస్తున్న పనియున్ను పత్రికలవారికిన్ని ప్రజల కందరికిన్ని కూడా బాగా తెలిసివున్నాయి. "బాధ్యతలేని స్వర్తించని నిరంకుశాధికారులు యిటువంటి మిక్కిలి ప్రమాదకరమైన స్థితిలోకూడా పత్రికల నియమములను సరిగా అమలుజరుపుటలేదు గాన ఈ విషయములో పత్రికలవారు వీరితోకలసి పనిచేయగూడదు" అని పత్రికల సంపాదకులలో కొద్దిమంది తెలిపినను మొత్తంమీద గత రెండేళ్లలోను ఈసంస్థ క్రమక్రమముగా చాలా సంతృప్తికరంగానే పనిచేసింది.

పత్రికలవారున్ను, దొరతనమువారున్ను కలసి ఆలోచించుటవల్ల యేర్పడిన ఆలోచనపద్ధతికి వేరు వేరు స్థితులలో సాఫల్య వైఫల్యములు వేరువేరురీతులుగా జరుగుతూవున్నాయి. కొన్నిరాష్ట్రాలలో ప్రభుత్వములవారు యిండియా ప్రభుత్వ చట్టం 93 వ శెక్షనుపైని ఆధారపడి యీపద్ధతిని పూర్తిగతిరస్కరిస్తున్నారు. వీరిటువంటి అక్రమములనుచేయకుండునట్లు తగిన కట్టుదిట్టములను చేయగల శక్తి యిండియా దొరతనంవారి హోము డిపార్టుమెంటువారికి లేనట్లు కనబడుతున్నది. "పత్రికలకు కష్టములు కలుగుతున్నవని తరుచైనవిషయములలో కూడా మేమేమీ చేయలేము" అని స్థాయిసంఘ సభలో ఒకసారి యిండియా ప్రభుత్వం హోంమెంబరు మిక్కిలి స్పష్టంగానే చెప్పారు. "స్థాయి సంఘ సభ్యులలో కొందరికి స్థాయిసంఘంవారున్ను దొరతనంవారున్ను కలసిపనిచేయుట యిష్టములేదు. అందువల్ల వారు విపరీతములైన ఆరోపణలను చేస్తున్నారు. అందువల్లనే యీ పద్ధతి సరిగా జరుగుటలేదు. దీనికి వీరే బాధ్యులు" అని ప్రభుత్వప్రతినిధులు చాలా సారులు చెప్పారు. "దేశంలో కొన్ని పత్రికలవారు యేమైనాసరే యీ వుద్యమమును ప్రోత్సాహపరుచుటకు దీక్షవూనారు. వీరి సంఖ్య చాలా తక్కువగానే వుంది." అని స్టేటుకౌన్సిలులో టాటనుహాంగారన్నారు.

ఈ సంఘములో సభ్యులుగా వున్నవారిలో కొందరు సామాన్యపరిస్థితులలో కాంగ్రెసువారి దృక్పథమును ఆమోదిస్తూవున్నమాట నిజమేగాని అందువల్ల వారు యిప్పుడు జరుగుతున్న అల్లరులను ప్రోత్సాహపరుస్తున్నారనిన్ని ఇవి యింకా అధికమయేలాగు చేస్తున్నారనిన్ని టాటనుహాంగారు చెప్పుట కేవిధమైన ఆధారమున్ను లేదని నేను నిస్సంశయంగా చెప్పగలను. పత్రికల సలహా పద్ధతి నేర్పరుచుటలో యీ వ్యక్తులే అత్యధికమైన సహాయము చేశారు. ఇది సరిగా కొనసాగుటకు వీరందరున్ను యిప్పటివరకున్ను అధికంగా తోడ్పడుతూనే వున్నారు. వీరిమీద యిటువంటి నిరాధారములైన నిందలను బాటనుహాంగారువంటి ప్రభుత్వోద్యోగులు మోపుకూవుండడంవల్లనే అభిప్రాయ భేదాలు కలుగుతాయి. అధికారాలలో వున్నవ్యక్తులు నిరంకుశంగా పనిచేస్తున్నారు. ఢిల్లీలో హిందూస్థాను పైన్ను, లక్నోలో నేషనలు హెరల్డు, ఆగ్రాలో సైనిక పత్రికలమీద జరుపబడిన దర్యతే యిందుకు ప్రత్యక్ష నిదర్శనములుగా వున్నాయి. సంయుక్తరాష్ట్రములలో అధికారులు పత్రికలకు చాలా అన్యాయం చేస్తున్నారని పయినీరుపత్రిక సంపాదకుడు హెచ్. ఇ. బి. కాల్లేగారా పత్రికలో ప్రకటించిన వక వ్యాసంలో పూర్తిగా రుజువుచేశారు.

పత్రికల స్వాతంత్ర్య ప్రకటన

స్థాయిసంఘ సభలలో జరిగే చర్చలలో ప్రతి సభ్యుడున్ను తన అభిప్రాయములను చాలా తీవ్రముగా వెల్లడించుటకు కూడా పూర్తియైన అవకాశ మియ్యబడుతున్నది. చివరకు జరిగే నిర్ణయములన్నీ మాత్రం యేకగ్రీవంగానే జరుగుతున్నాయి. యే విషయంలోనైనా ఏకాభిప్రాయం కలుగదని తోచినప్పుడు ఆ విషయమునుగూర్చి నిర్ణయమును చేయడం మానేస్తున్నాము. ఇందువల్ల చాలా ప్రబలమైన నిర్బంధాలు అనేకసారులు కలిగినప్పటికిన్నీ ఈ సంఘం యిప్పటివరకున్ను సరిగా పనిచేయగలుగుతున్నది. ఈ సంఘ సభ్యులలో వ్యక్తులకు రాజకీయములనుగురించి అభిప్రాయభేదాలు చాలా హెచ్చుగానే వున్నాయి. కాని పత్రికల స్వేచ్ఛా స్వాతంత్ర్యములకు భంగము కలుగకుండా చేయుటలో యీ సంఘసభ్యు లందరున్ను పూర్తిగా కలసిపనిచేస్తున్నారు.

కొన్నినెలలకంచి యిండియా ప్రభుత్వం హోము డిపార్టుమెంటువారు చాలా అధికమైన ఖంగారును కనబరుస్తున్నారు. వీరికి కలిగిన భయములన్నీ కాల్పనికములే. వీటినితొలగించుటకు చాలాసారులు స్థాయిసంఘ సభలను జరుపవలసివచ్చింది. దేశంలోనిఅన్నిపత్రికలకున్ను కొత్త నిరోధములను విధించుటవసరమని యిండియా ప్రభుత్వ ప్రతినిధులు యీసభలలో తెలుపుతూవుండేవారు. వారికి మేము తెలిపిన సమాధానములు సంతృప్తికరముగా వున్నప్పటికిన్నీ పత్రికలలో వార్తలను ప్రకటించుటలో సంపాదకులింకా చాలా జాగ్రత్తగా వుండవలెను. అని చివరకు ప్రతిసభలోను ప్రభుత్వప్రతినిధులు చెబుతూనే వుండేవారు. అయినప్పటికి అధికారులు పత్రికలవారిమీద తొందరపడి అనాలోచితముగా చర్యజరుపకుండునట్లు మా సంఘమువారు చేయగలిగారు. కొన్ని రాష్ట్రములలో దొరతనములవారు మాసంఘమువారి సూచనలను ఆమోదించలేదని చెప్పక తప్పదు. "యుద్ధసమయములోను యితర సమయములలోను రాజకీయములను గురించి తమ అభిప్రాయములను సంపాదకులు

(2-వ పేజి చూడుడు)

స్టాలినుగ్రాడులోపల వెలుపల మంటలు

కాకససురంగంలో గ్రాజ్నీ పెట్రోలుకొరకు బ్రహ్మాండమగు యుద్ధము

రాస్టావులో జర్మనుల రాక్షసకృత్యములు

మాస్కో, అక్టోబరు 5:—

స్టాలిన్గ్రాడులోపలను వెలుపలను యుద్ధఫలితముగా మండుచున్న మంటలు అహోరాత్రములు దూరమునుండి కనుపించుచున్నవి. స్టాలిన్గ్రాడులో కార్మికులు నివసించు ప్రదేశములైన శత్రువు 3 కాల్బల డివిజనులతోను వందలకొలది టాంకులతోను విజృంభించెను.

కాకససురంగంలో గ్రాజ్నీ పెట్రోలు గనులవంకకు పోవుమార్గమున యుద్ధతీవ్రత గరిష్ఠపరిమితికి హెచ్చినది.

లండను, అక్టోబరు 5:—

"స్టాలిన్గ్రాడురంగంలో డాన్ వాల్గా నదులమధ్యనున్న అడవులు తగులబడుచున్నవి. జోరున వర్షములు కురిసిన, తప్ప ఈ మంటలు చల్లారవు. వీటినీ ఆర్పుట మనుష్యశక్తిలో లేదు" అని విచీరేడియో తెలిపెను.

మాస్కో, అక్టోబరు 5:—

స్టాలిన్గ్రాడుమీద ప్రతిరోజూ ఆరేడు వందల జర్మను బాంబరువిమానములు వచ్చి బాంబులు కురిపించుచున్నవి. అందువల్ల పగలు నగరముయావత్తు ధూమసహితమగు జ్వాలలతో నిండిపోయినట్లు కనబడుచున్నది. రాత్రిపూట పంటలకాంతులు యింకను స్పష్టముగా గోచరమగుచున్నవి.

నగరములో

నగరములో యుద్ధవిశేషములను గురించి రాయిటరు విలేఖరి వృత్తాంతము:—

"ఉత్తరభాగమున ఫ్యాక్టరీప్రదేశములో ముందుకు త్రోసుకొని రాగలిగిన శత్రువుతో ఘోరయుద్ధము ప్రారంభమయ్యెను.

ఇంకొకచోట అతివేగముగల 70 టాంకులతో సంరంభించిన శత్రుసేనను 20 మంది రష్యను సైనికులు అత్యద్భుతముగా నిలువరింపగలిగిరి. రోడుకడ్డముగా నిలిచి 27 టాంకులను 150 మంది టాంకుదోడకులను మొదటనే సంహరించిరి. ఈ రోడు అతి దుర్భేద్యముగాను దుర్గముగాను ఉండుటవల్ల దీనికి యమలోకమునకు పోవుదారి అని జర్మనులు పిలుచుట వాడుకయైనది.

కార్మికుల ప్రదేశమునై శత్రుసైనికదాడి

నగరములో ఉత్తరభాగమున వాల్గానదీ తీరమునకు పోవుమార్గములో ఫ్యాక్టరీ ప్రదేశమునకు సమీపమునున్న కార్మికుల నివాసములపైకి శత్రువు 3 కాల్బల డివిజనులతోనువిమానసహాయముకల వందలకొలదిటాంకులతోను దాడిచేయలినట్లు రష్యను ప్రకటనలో కలదు. 1500 మంది సైనికాధికారులను సైనికులను శత్రుసేన కోల్పోయెను.

నగరములో ఇతరచోట్లు కొన్ని స్థలములు జర్మనులచేతిలోనుండి జారిపోయెను.

తాత్కాలికంగా రష్యనుల అధిక్యత

స్టాకహోం, అక్టోబరు 5:—

నగరములో తాత్కాలికముగా రష్యనులజే పైచేయి గానున్నట్లు ఇక్కడసమాచారము తెలిసినది.

జర్మనురేడియో వగవు

లండను, అక్టోబరు 5:—

భూమిలో లోతుగా అడుగుకుత్రవ్వి కట్టిన రష్యను దుర్గములు ప్రతిచోట కనుపించుటవల్ల జర్మనులకు విసుగు పుట్టుచున్నదని జర్మనురేడియో చెప్పెను.

రష్యనుపత్రిక ప్రబోధము

మాస్కో, అక్టోబరు 5:—

ప్రవ్దా అను ప్రముఖ రష్యనుపత్రిక స్టాలిన్గ్రాడు సంరక్షకులను ప్రబోధించుచు ఇట్లు సంపాదకీయము వ్రాసెను:—

"రష్యాయుద్ధము యావత్తు స్టాలిన్గ్రాడు యుద్ధఫలితముపై ఆధారపడియున్నది. కనుక రష్యను లిప్పటికన్న ఇంకను ఎక్కువ ధైర్యసాహసములతో పోరవలెను. ఇచ్చట శత్రువుపై ఎంత గట్టిదెబ్బకొట్టిన రష్యాకు అంతభద్రము. స్టాలిన్గ్రాడును ఇన్నాళ్లు రక్షించుటవల్ల మనపట్ల ప్రపంచమునకు గల గౌరవ మతిశయించినది."

స్టాలిన్గ్రాడున కుత్తరమున

స్టాకహోం, అక్టోబరు 5:—

ఉత్తరమునుండి వచ్చు రష్యనుసేనలు శత్రుసేనలను నెట్టుకొనుచు నగరమువంకకు యింకను ముందుకు వచ్చినవి. వాటిని అడ్డుటకుగాను శత్రువు విమానములపై సేనను కొనివచ్చి చేర్చుచున్నాడు. ఈ సేన జర్మను ఫిరంగుల మరుసన తిరుగుదాడులు సాగించుచున్నది.

స్టాలినుగ్రాడుకు దక్షిణమున

నగరములో ఒత్తిడి తగ్గించుటకై నగరమున కుత్తరమునను, దక్షిణమునను రష్యనులు ప్రారంభించిన యుద్ధములలో దక్షిణమునే యుద్ధము రష్యనులకు ఎక్కువగా అనుకూలముగా నున్నదని చెప్పవచ్చును. ఉత్తరమున గంటకు పదియడుగుల కన్న రష్యనులు ముందుకు జరుగుటలేదు. కాని ఇక్కడ అట్లుకాదు. కొన్ని స్థలములను రష్యనులు పట్టుకొనిరి. 2 వేల మంది శత్రుసైనికులను వధించిరి. ఇచ్చట జర్మనులు నిర్మించుకొన్న విమానాశ్రయములపై రష్యను విమానములు బాంబులు వేసెను.

శత్రువిమాన తండములు

నగరములో కొన్ని గజముల మేరలో రష్యనులు లేకుండ సర్వనాశనమొనరించుటకై కొన్నివందల శత్రువిమానములు విజృంభించుచున్నవి. రష్యనుల నిశ్శేషమైనంత మేరవరకు పురోగమనము సాగించుట జర్మను కాల్బలముల పని. గొప్ప టాంకు దళములు నిరుపయోగమగుటవల్ల శత్రువు విమానబలముపైనే ఎక్కువగా ఆధారపడుచున్నాడు.

లండనుకు స్టాలిన్గ్రాడుకు సామ్యము

లండనుపై జర్మనువిమానములు ఘోరమగు దాడులు సలిపినకాలమున అచ్చటి బ్రిటిషువైమానికులోర్చిన శ్రమకన్న ఇప్పుడు స్టాలిన్గ్రాడులో రష్యనువైమానికులు ఎక్కువ శ్రమకు ఓర్వవలసి వచ్చుచున్నదని అమెరికను ప్రముఖుడు రష్యను రేడియో ద్వారా చెప్పెను. పగటిపూట రోజుకు 4 మార్లు ఒక్కొక్క వైమానికుడు విమాన పోరాటములలో పాల్గొనుచున్నాడు.

కాకసస రంగము

మాస్కో, అక్టోబరు 5:—

కాకసస తూర్పు భాగములో మజ్దాక్ ప్రదేశము మీదుగా గ్రాజ్నీ పెట్రోలు గనులను చేరుకొనుటకు గాను, శత్రువు జరుపుచున్న యుద్ధము అపరిమితమగు తీవ్రత వహించినది. శత్రు సైనిక దాడులు ఒకటి పంట ఒకటి విధి విరామము లేకుండ కొనసాగుచున్నవి. ఒక్కొక్క దాడిలో కొన్ని శత్రు పటాలములు ఇనవై ముప్పయి టాంకులు పాల్గొనెను. ఇప్పుడు ఒక పట్టణములో కీళ్లు యుద్ధ భూములైనవి.

ఒక రష్యను పైకిదళము 600 మంది జర్మనులను తుదముట్టించెను.

ఇచ్చట కాకసస పర్వతముల కనుమలలో దారి చేసికొనుటకు పోయిన జర్మను లక్షకు లు నిహతులైరి.

స్టాలిను ప్రకటన

బ్రిటిషు అమెరికను వ్యాఖ్యలు

హాలిఫాక్సు ప్రభువు అభిప్రాయము

వెంటులూయి, అక్టోబరు 5:—

వెంటనే రెండవ రంగం ప్రారంభించుట అవసరమని రష్యానియంత స్టాలిను నిన్న చేసిన ప్రకటన గురించి అమెరికా సంయుక్తరాష్ట్రములలో బ్రిటిషు రాయబారియగు హాలిఫాక్సు ప్రభువుగారిట్లు చెప్పిరి:—

"స్టాలిను, బ్రిటిషు ప్రధానియగు చర్చిలు, ఒకరినొకరర్థము చేసికొనజాలకున్నారనియు, విభేదపడుచున్నారనియు తలపరాదు. స్టాలిను ఉపన్యాసములో రెండవరంగమునకు సంబంధించిన భాగము తప్ప తక్కిన భాగములన్నియు చాలా ప్రోత్సాహ జనకముగా నున్నవి."

ఇండియాపరిస్థితి

ఇండియానుగురించి వారు ఇట్లుచెప్పిరి:—

"ఇండియా అంతటి తరపున మాట్లాడగల సంస్థ కాంగ్రెసుఒక్కటేఅని తలచుట పొరపాటు ఇండియాలో అల్లర్లు శాంతించి స్థితిగతులు చక్కబడినవి. శాంతిస్థాపనకు వలయు చర్యలను గైకొనుటకు జంకము. రాజీకి ఇష్టపడువారికి సర్వవిధముల బ్రిటిషు ప్రభుత్వము సహాయము చేయును."

మిత్రమండలి బలము

మిత్రమండలి బలాభివృద్ధిని వర్ణించుచు ఇట్లు చెప్పిరి:—

"జర్మనీ జపానులు సులభముగా విజయములు సాధించురోజులు తీరిపోయినవి. పసిఫికు రంగంలో జపాను మనబలమును ఇప్పుడు చవిచూచుచున్నది."

అమెరికా సం॥ రా॥ విదేశాంగమంత్రి అభిప్రాయము

వాషింగ్టను, అక్టోబరు 5:—

అమెరికా సంయుక్తరాష్ట్ర విదేశాంగ మంత్రి యగు సమ్నర్ వెల్సుగారు స్టాలిను ప్రకటనపై ఇట్లు చెప్పిరి:—

"ఈ ప్రకటనను చాలా జాగ్రత్తగా చదివితిని. రష్యాకు వీలైనంత యెక్కువ సహాయము చేయుటే మా ఉద్దేశ్యము. శక్తి వంచనలేకుండ రష్యాకు గరిష్ఠసహాయము చేయుచున్నాము".

సాలమను దీవులవద్ద పోరాటం

కొలదిగా క్రొత్త జపానుసేనలు దిగెను

వాషింగటను, అక్టోబరు 5:—

గెడారు కెనాలువద్ద అమెరికను నౌకాదళ సేనలు తమ యధాస్థానములకు భంగము లేకుండా కాపాడుకొనుచున్నవి. సాలమను దీవులలోనికి క్రొత్త జపానుసేనలు కొలదిగా వచ్చిచేరెను. అమెరికనులు ప్రతిఘటించినను ఆ జపానుసేనలు చేరగల్గెను.

సాలమను దీవులలో 10 జపాను విమానాలు పడగొట్టబడెను. రెండు చెడగొట్టబడెను.

ఇతర రంగములు

మాస్కో, అక్టోబరు 5:—

లెనిన్గ్రాదు నగరమువద్ద గతవారము 200 శత్రువిమానములును ఆ తర్వాత 92 శత్రు విమానములును కూల్చబడెను. మాస్కో లెనిన్గ్రాదుల మధ్య నొక ప్రదేశమున శత్రువును రష్యనులు విశేషనష్టముతో వెనుకకు మళ్లించిరి.

మాస్కోరంగంలో ఒక ముఖ్యమైన కొండను వదలిపెట్టి జర్మనులు 7 మైళ్లదూరము పారిపోయిరి. తమ సేన పారిపోయిన సంగతి తెలియక ఇంకను తమసేన అక్కడనున్నదని తలచి దాని ఉపయోగార్థము జర్మను విమానములు ఆయుధసామగ్రిని క్రిందకు పడవేసెను. వాటిని రష్యనులు వశపరచుకొనిరి. ఒకచోట శత్రువు గాంచిన తిరుగుదాడులన్నియు విఫలమయ్యెను.

వరోనెజురంగంలో శత్రువుకు సప్లయిలు కొనివచ్చు నుడ్నైళ్లను రష్యను విమానములు బాంబులుసేసి ధ్వంసము చేయుచున్నవి. ఒక రైలు ప్రేలిపోయినప్పుడు 40 మైళ్ల దూరమునకు ప్రేలుడుకాంతులుకనుపించెను.

జర్మనుల రాక్షసకృత్యములు

తమ ఆక్రమణములోనున్న రాష్ట్రములో జర్మనులు రష్యను పౌరజనమును వరుసపెట్టి కాల్చి చంపుచున్నారు. రష్యనుల రక్తముతో వీధులు నిండిపోవుచున్నవి. చిత్రహింసల కంతులేదు.

జర్మను నౌకానష్టము

10 వేల టన్నుల శత్రు సప్లయి నావను రష్యను యుద్ధనావలు ముంచివేసినవి.

హిందూ మహాసభ

మరొక మాసము రాయబారములు

కార్యవర్గ నిర్ణయము

(మా ప్రత్యేక విలేఖరి)

న్యూఢిల్లీ, అక్టోబరు 5:—

'ఒక మాసము వేచి యుండుడు' అని ప్రస్తుత చర్చల పర్యవసానము విషయమై ప్రస్తావించుచు హిందూసభా నాయకులలో నొక ప్రముఖుడు చెప్పెను. డా॥ శ్యామప్రసాద్ ముఖర్జీగారి నివేదిక నాధారముచేసికొని యిదివరకే కమిటీవారు తయారుచేసిన తీర్మానమునకు ప్రస్తుత సమయమున, అనగా అర్ధరాత్రి సమయమున జరుగుచున్న వర్కింగు కమిటీసభలో సవరణలు చెక్కబడుచున్నవి. అందరిని ఏకముచేయుటకు హిందూమహాసభ ప్రత్యేకోపసంఘమువారు గావించుచున్న ప్రయత్నములకు రాజకీయ పార్టీలవా రందరు తోడ్పడవలెననియు, వెంటనే ప్రభుత్వమువారు రాయబారములు ప్రారంభింపవలెననియు ఈ తీర్మానము కోరునని తెలియుచున్నది.

ఒకనెలవరకు ఈప్రయత్నములను కొనసాగించుట హిందూమహాసభా నాయకుల సంకల్పమై యున్నది. తరువాత అక్టోబరు మాసాంతమునను నవంబరునెల ప్రారంభమునను హిందూమహాసభ జనరలు కౌన్సిలుసభ జరుగును. ఆ సభలో అంత్యనిర్ణయము గావింపబడును.

అఖిలపక్ష నాయకుల సభ వాయిదా

వ్యవధి చాలకపోవుటచేత శ్రీ సి. రాజగోపాలాచారి గారివంటి ముఖ్యనాయకులు వచ్చుటకు వీలుకలుగనందున వివిధరాజకీయ పక్ష నాయకులసభను ఒకనెలవరకు వాయిదావేయ ఫజ్లుల్ హక్కుగారుసూచన అంగీకరించి యున్నారు. ఐనను యిప్పుడు ఢిల్లీలో నున్న నాయకులు (ఫజ్లుల్ హక్కు, అల్లాబక్షుగారలతోసహా) యిష్టాగోష్ఠిసంభాషణలు జరుపుచున్నారు. వీరు తిరిగి రేపు సమావేశమగుదురు.

డా॥ ముఖర్జీ రాజప్రతినిధిని కలసికొనడు

ప్రస్తుత స్థితిగతుల విషయమై సంభాషణలు సాగించుటకుగాను రాజప్రతినిధిని గాని, జిన్నాగారిని గాని కలసికొను నుద్దేశ్యము ప్రస్తుతము డా॥ శ్యామప్రసాదముఖర్జీగారికి లేదు. ఐనను, హిందూమహాసభవారి ప్రయత్నమునకు తోడ్పాటు పొందుటకై డా॥ ముఖర్జీగారు రాజప్రతినిధికార్యనిర్వాహకవర్గమునందలి భారతసభ్యులను కలసికొని మాట్లాడుచున్నాడు.

(అసోసియేటెడ్ ప్రెస్)

న్యూఢిల్లీ, అక్టోబరు 5:—

వివిధ రాజకీయ పార్టీలవారితో జరుగుచున్న రాయబారములు ఇంకా ఒక మాసంవరకు సాగవలెననియు, ఈరాయబారములు గావించుచున్న హిందూమహాసభ ప్రత్యేకోపసంఘము కార్యవర్గమువారికి నివేదిక పంపవలెననియు నిర్ణయించిన మీదట హిందూమహాసభ కార్యవర్గసభ నేటిరాత్రి సమాప్తమయ్యెను.

సభవారి ప్రధాన తీర్మానము

రాజకీయ స్థితిగతులకు సంబంధించిన ప్రధాన తీర్మానమును తయారుచేయుటకు సభవారు నేడు 5 గురితో గూడిన ఒక ఉపసంఘము నేర్పరిచి సభ చాలించిరి. ఈ ఉపసంఘమువారు తయారుచేయు ముసాయిదాను చర్చించుటకు కార్యవర్గమువారు తిరిగి నేటిరాత్రి సమావేశమగుదురు.

ఈ తీర్మానము రేపు విడుదల చేయబడును.

సాముదాయిక జరిమానాలకు అసమ్మతి

హిందూసంఘమునుండి ప్రత్యేకముగా సాముదాయిక జరిమానాలు వసూలు చేయుటలో ప్రభుత్వమువా రవలంబించుచున్న విధానమును, పద్ధతులను సభవారు ఖండించి, తమ అసమ్మతి ప్రకటించిరి.

న్యాయవిచారణ సంఘము

అల్లరుల నడంచుటలో అధికారులు అవసరమైన దాని కంటె యెక్కువ బలప్రయోగము గావించిరను ఆరోపణలను విచారించుట కొక న్యాయవిచారణ సంఘ మేర్పరుపవలెనని సభవారు ప్రభుత్వమువారిని కోరిరి.

ఈ ఆరోపణల విషయమై విచారించి నిజము కనుగొనుటకు తామే స్వయముగా నొక విచారణసంఘ మేర్పరుప కార్యవర్గమువారు నిశ్చయించిరి.

ప్రశంస

వర్కింగు ప్రెసిడెంటు, ప్రత్యేకోపసంఘము నందలి యితర సభ్యులు చేసిన ప్రశస్తసేవను సభవారు కొనియాడిరి. ముఖ్యముగా, జాతీయప్రభుత్వ వాంఛ నందురు కలిసి వెలిబుచ్చునట్లు చేయగలిగినందుకు సభవారు వారిని కొనియాడిరి.

సభాధ్యక్షుడు దేవు శ్రీకృష్ణసవర్కరుగారు రేపు ఉదయం బొంబాయి బయలుదేరి వెళ్లెదరు.

శివన్ అండ్ కో., తణుకు

ప్రపంచఖ్యాతిగల 4 ఔషధములను అందరికిని అందుబాటులో నుండునట్లు ధరలు చాల తగ్గించినాము.

చిన్న సీసా రు. 0-9-0 మాత్రమే.

ఉబ్బసము, హిస్టీరియా, అతిమూత్రము మధుమేహము, గనోరియా అను సెగ వ్యాధి, శుక్లనష్టము వగైరా వాటికి నిశ్చయముగా వెంటనే గుణమిచ్చును.

కావలెను

క్రొత్తదిగాని లేక సెకెండుహాండుది గాని, మిల్లింగు మెషిను ఒకటి కావాలి. పూర్తివివరాలతో వ్రాసుకోండి: మెస్సర్సు సుల్తానాలి & కో, చిక్‌పేట, బెంగుళూరుసిటీ.

ప్రకటన

"తెలుగు యింగ్లీషు చదువుకొని యుండి ఆయిలు యింజనులు గ్యాసు యింజనులు విషయమై సంపూర్ణజ్ఞానము అనుభవమునుకలిగి వాటిని సమర్థతతో మరమ్మతు చేసి సక్రమముగా నడుపగల డ్రైవరు కావలెను. వివరములతో మాకు వెంటనే దరఖాస్తులు పంపవలెను.

శ్రీ సూర్యనారాయణ స్పిన్నింగు అండ్ వీవింగు మిల్సు, పందలపాక, తూర్పుగోదావరిజిల్లా."

అమ్మకము

మా వద్ద 18.20 హార్సు పవర్ రాబుసన్ కోల్డు స్టార్టింగ్ క్రూడాయిల్ యింజను, 2" హల్లరు పంకా, వాటరు పంపు, పైప్సు, పూర్తి సామాన్లతో సహా బిర్కింగు ఆర్డరులో వున్న యింజను విక్రయించుటకు సిద్ధముగా నున్నది. యింకను మా వద్ద ఆయిలుయింజన్లు, మిల్లు స్టోరు సామానులు, బీరు రద్దు యినుము, వైట్ మెటలున్ను, కళాయి పైప్సు, కూడ దొరకును. నేషనల్ 60 హార్సు వర్కు పనికి వచ్చు సెల్ఫ్ ట్యాంకి పంపు, పైప్సు కంప్లంటుతో వున్నది. 30 × 12 డబుల్ హారస్ పుల్లీ ఒకటి వున్నది. వివరములకు, ధరలకు దిగువ అడ్రసుకు వ్రాయుడు.

చౌదరి బ్రదర్సు, యింజనీర్సు అండ్ కంట్రాక్టర్సు, హైదరాబాదు రోడ్డు, మచిలీపట్నం.

నోటీసు

ఇందుమూలముగా తెలియజేయున దేమనగా, పేరొందిన "రోషన్ బిస్కట్లు" మాన్యుఫాక్చరర్లగు యీ దిగువ సంతకంచేసినవారు గుడియాత్తం నేషనల్ బిస్కట్ ఫ్యాక్టరీ ప్రొప్రయిటరు పి. కె. హాజి అనునతడు "రోషన్ డిన్నర్" అను పేరుతో దిగువ సంతకము దారులచే చేయబడని యేబిస్కట్లును లేక వాటిని అనుసరించిన యేబిస్కట్లయినను తయారుచేయకుండనున్ను అమ్మకుండయున్ను, అమ్మటానికి యేర్పాటుచేయకుండనున్ను లేక యితరంగా వ్యవహరించకుండయున్ను మద్రాసు సిటీ సిటీ సివిల్ కోర్టు పైలు ఓ. యస్. నెం. 1196 ఆఫ్ 1942 లో ఇంజక్షనుకు ది 28-8-42 వ తేదీన డిక్రీ పొందియున్నారు. ఎవరైనను యీ దిగువవారి ట్రేడు పేరు, గుర్తులను అనుకరింప ప్రయత్నించినచో వారిపైకూడ యీ దేవిధముగాచర్య తీసికొనబడును.

రోషన్ బిస్కట్ ఫ్యాక్టరీ, 38, అన్నాస్వామి నాయకన్ లేన్, చెట్టీస్ గార్డెన్, మౌంటు రోడ్డు, మద్రాసు.

అపాయమును గుర్తింపుడు

మీ అదృష్టము: ఒక కార్డుమీద మీ పూర్తి అడ్రసును, యేదో ఒక పువ్వుయొక్క పేరును వ్రాసి మాకు పంపుడు. జ్యోతిశ్శాస్త్రముప్రకారము గణించి, రానున్న 12 మాసములలో మీకు కలుగబోవు లాభనష్టములు, వివాహము, మరణము, జననము, కోర్టువ్యవహారములు, పరీక్షలు, స్త్రైర్యలేమన్లు మొదలగు వివరములను మాపవారిగా విభజనగా వ్రాసి, రూ 1-9-0 లకు వి. పి. పి. గా పంపుదుము. పోస్టేజి అదనము. జ్యోతిశ్శాస్త్రములో మా పరిపూర్ణ ప్రజ్ఞా ప్రభావములు ఒక్కమారు పరీక్షించిన మీకే తెలియును. E (2-94)

MOHINIBHANDAR, P. B. 233, LAHORE.

ఆర్షరసాయనశాల ముక్త్యాల (కృష్ణా)

మాప్రసిద్ధౌషధములను ఒకసారివాడిచూడుడు:
1. అభ్రకభస్మము (అమృతమువంటిది)
2. వసంతకుసుమాకరము (ప్రమేహములకు పెన్నిధి)
3. మహాసూతికాభరణము (బాలింతలకు పరమౌషధము)
4. సువర్ణ సుందరరసము (సర్వమేహములకు సంజీవి)
5. క్షీరబలాతైలము (వాతరోగములకు వజ్రాయుధము)
6. మహా సూర్యావర్తి (పైత్యరోగాలను పారదోలును)

ఇంకా సమస్తాయుర్వేదౌషధములు దొరకును. స్వయముగా వచ్చిగాని, ఉత్తరప్రత్యుత్తరములద్వారాగాని సలహా పొందవచ్చును.

Consulting Physician:— ఆయుర్వేదభూషణ నెం. 6. వేటూరి శంకరశాస్త్రి, ఎ.ఎం.ఎ.సి.

గంటలపంచాంగం

చిత్రభానునం॥ భాద్రపద బ॥ ద్వాదశి 1942 సం॥ అక్టోబరు 7 బుధవారం

బు॥ ద్వా ఉ 9-11 మ ఉ 8-20 వర్జ్యం సా 4-41 మొ 6-21 కు.

బ॥ త్రయోదశి అక్టోబరు 8 గురువార రం॥ త్ర ఉ 9-40 పూర్వ ఉ 9-25 వర్జ్యం సా 4-47 మొ 6-25 కు.

ఆంధ్రపత్రిక

1942-వ సం॥ అక్టోబరు 6 తేది మంగళవారము

సంపాదక మహాసభ సూచనలు

బొంబాయియందు సమావేశమైన పత్రికా సంపాదక మహాసభవారు, ప్రభుత్వమువారు ప్రవేశపెట్టిన పత్రికానిర్బంధముల గురించి, సంపూర్ణమగు ఏకీభావముతో నిర్ణయముల గావించుకొన గల్గినందుల కెంతయు నభినందింపవలసియున్నది. పలువిధము లగు రాజకీయ సిద్ధాంతములకు సంబంధించిన సంపాదకులాసభయందు పాల్గొనిరి. వారిలో కొందరు, ఆంగ్లో-హైందవ పత్రికలకు సంబంధించినవారు, కొందరు మితవాదులు, మరి కొందరు జాత్యయవాదులు; వీరిపత్రిక లనుసరించు విధానములు గూడ పరస్పర మెంతయో భేదముగలదు. అట్టి వీరందరును గూడ ఏకగ్రీవముగ, ప్రభుత్వము వారిపుడు ప్రవేశపెట్టిన "ప్రి—సెన్సారు" పద్ధతిని పూర్తిగ నిరసించి దానిని వెంటనే తొలగింపవలె నని కోరిరన్నచో—ఆ పద్ధతి ఎంత దుర్భరమైనదో, యెంత అసహ్యకరమైనదో వూహించుకొన వచ్చును.

కె. శ్రీనివాసన్‌గారు తమ అధ్యక్షోపన్యాసమున సూచించినటుల, ఈ కొత్తనిబంధనలు "భారత ప్రభుత్వమువారిదివరకు వార్తాపత్రికాసంపాదక స్థాయిసంఘముతో గావించుకొనిన ఒడంబడిక మరతులకు విరుద్ధము". పత్రికాసంపాదకుల సలహాసంఘముతో సంప్రదింపకుండ, పత్రికలపై కొత్తనిర్బంధముల విధింపమనియు, చర్య గైకొనమనియు, ప్రభుత్వమువారా యొడంబడిక యందు వాగ్దాన మొనర్చిరి. దానికి బదులుగ సంగ్రామ నిర్వహణప్రయత్నములకు భంగము గల్గించు చర్యల ప్రోత్సహింప కుండుటకు పత్రికలస్థాయిసంఘ మంగీకరించెను. సంయుక్త పరగణాలు మొదలగు కొన్ని రాష్ట్రములలో అధికారులు ఈ యొడంబడికనుల్లంఘించి నిరంకుశముగ వ్యవహరించినను, మిగిలిన ప్రాంతములలో నీ సంప్రదింపుల పద్ధతి "చాలవరకు సంతృప్తికరముగనే పని చేసెన"ని ప్రభుత్వ సభ్యుడే అంగీకరించెను. కాని, గత ఆగస్టు 8-వ తేదీన కాంగ్రెసు జాతీయోపసంఘ తీర్మానానంతరము, ప్రభుత్వమువారాకస్మికముగ, పత్రికాసలహాసంఘములతో ఆవంతయైన సంప్రదింపకుండ — శాసనోల్లంఘనమునకు సంబంధించిన వార్తలను, ఆ విషయమై దేశమునందలి సంఘటనలను, ముందుగ — అధికారుల అనుమతి పొందకుండ ప్రచురింపరాదని, నిర్బంధనిబంధనలను జారీ చేసిరి. అంతవరకును అనుసరింపబడుచున్న సంప్రదింపుల పద్ధతిని దేశీయసంఘటనల సందర్భమున మానివేసి యిట్టి పద్ధతి ననుసరించుటకు కారణ మెద్దియో ప్రభుత్వమువారిప్పటికిని వెల్లడించి యుండలేదు.

"ప్రి—సెన్సారు" పద్ధతి ననుసరించుటలో తమ యుద్దేశము—సత్యాగ్రహోద్యమమును ప్రోత్సహించు విషయములను ప్రకటింపకుండజేయుటయే తమ యుద్దేశము గాని, దేశమునందు సంభవించు సంఘటనల గురించిన వార్తలను అణచివేయుట తమ యుద్దేశముగాదని ప్రభుత్వమువారు పదేపదే తెలుపుచున్నారు. కాని ఆచరణయందు ఇందుకు పూర్తిగ విరుద్ధముగ జరుగుచున్నది. చాల సంఘటనలకు సంబంధించిన వార్తలు అణచివేయబడుటయె గాక, ప్రకటించుటకనుమతింపబడిన వార్తలు గూడ—అందు కొన్ని విషయములు లోపింపజేయుటవలన — అట్టి సంఘటనను గురించి పూర్తిగ విరుద్ధమగు అభిప్రాయముల గూడ పాఠకులకు కలుగజేయుచున్నవి. ఈ నిర్బంధనిబంధనలమలు జరుపుటలో, ఒక రాష్ట్రీయ ప్రభుత్వ మొక విధముగను, మరియొక టింకొకవిధముగను వ్యాఖ్యానమొనర్చి అనుసరించుచున్నవి. ఒకేరాష్ట్రమున, ఒక "సెన్సారు" ఒకవిధమగు వార్తల ననుమతించుటయు. ఆ వార్తలనే మరియొక సెన్సారు నిషేధించుటయు గాన్పించును. ఈవిధముగ నీ "సెన్సారు"పని యంతయు అల్లకల్లోలమై అర్థము లేకుండ జరుగుచున్నది.

వార్తల నణచివేయుటకు ప్రభుత్వము వారవలంబించుచున్న పద్ధతివలన, పత్రికలయందు ప్రచురింపబడు వార్తలయందు ప్రజలకు విశ్వాసము తగ్గి, విపరీతమగు వదంతులు వ్యాపించుచున్నవి. నిజమగు వార్తలకంటె, ఈవదంతులవలన అధికమగునష్టము గల్గుచున్నదను విషయమును అధికారులిపుడైనను గమనించుటుచితము. ఈ సందర్భమున, సంపాదక మహాసభవారు, గావించిన సూచనలు, అంగీకరించుట కెట్టి ఆక్షేపణయు నుండరాదు. ప్రి సెన్సారు పద్ధతిని వెంటనే రద్దుచేసి, వార్తల ప్రచురణయందు సంపాదకులకే సంపూర్ణమగు విచక్షణను వదలివేయవలె నని వీరు సూచించిరి. అదేసమయమున, దేశమునందల్లరుల ప్రోత్సహించు విషయములను ప్రచురించుటలో నిగ్రహమును గనుపరుపవలె నని సంపాదకులను గోరిరి. ఇప్పటికైనను అధికారులకు వివేకోదయమై పత్రికా సంపాదకులందరేకగ్రీవముగ గావించిన సూచనలను అంగీకరించెదరని నమ్మెదము. వీనిని తిరస్కరించి, ప్రజాభిప్రాయము నంతను మరింత ప్రతికూల మొనర్చుకొనిన పిదప, అధికారులు సాధింపగల దెద్దియు నుండదు. అధికారులీ తీర్మానము ననుసరించి, తిరిగి "సంప్రదింపుల" విధానమును అనుసరించుచో, వ్యవహారముల సౌమ్యముగ సాగించుకొనుట కష్టము గాదు.

లాహోరు 'ప్రభాత్' ఆఫీసు కొట్టివేయుట

లాహోరు, అక్టోబరు 5:—

లాహోరు ఉరుదు దినపత్రిక 'ప్రభాత్' ముద్రాపకులు ప్రచురణకర్తలు పంజాబు ప్రభుత్వం 500/ రూ॥ల సెక్యూరిటీని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటూ చేసిన ఉత్తరువుపై లాహోరు హైకోర్టులో పిటీషను పెట్టుకోగా దానిని ఫుల్ బెంచి విచారించి కొట్టివేసిరి. (అ. ప్రె.)

పత్రికలపై నిర్బంధము తొలగింపవలెను

(1-వ పేజి తరువాయి)

తమ పత్రికలలో ప్రకటించుటకు వారికి హక్కువున్నది. ఈ విషయంలో దొరతనం వారు కల్పించుకొనగూడదు." అనే విషయమును దొరతనమువారు తెలుసుకొనగలిగేలాగు మేము చేయగలిగాము. "యుద్ధసమయంలో ప్రజలలో కార్యసైన్యభావము కలుగగూడదని" మా సంఘంవారి కొన్ని సభలలో ప్రభుత్వప్రతినిధులు వుపన్యాసాల నిచ్చారుగాని దీనిని గురించి మా సంఘంవారు హోము మెంబరుతో దాపరికం లేకుండా చర్చించిన పిమ్మట వారీ విషయమునుగురించి మల్లీ మాట్లాడడంలేదు.

ప్రజలకు వార్తలు తెలియకుండా చెయ్యగూడదు

ఇటువంటిస్థితిలో తమ విధిని సరిగా నెరవేర్చుటకు వీలులేదని దేశంలో కొన్నిపత్రికలవారు నిశ్చయించారు. తమ విధిని సరిగా నెరవేర్చజాలకున్న కారణంవల్ల తాము నెరవేర్చగలిగిన సేవనుకూడా చేయక పోవడం సరియైనపద్ధతికాదని నేను నమ్ముకున్నాను. దేశానికి సంపూర్ణస్వాతంత్ర్యం కలిగితేగాని పత్రికలకు సంపూర్ణ స్వాతంత్ర్యం కగలుదు. గనుక ప్రస్తుతంనిరోధములకులోబడేపత్రికలు శక్తివంచనలేకుండా ప్రజలకు సేవ చేస్తూ వుండవలెను. పత్రికలను నిలిపివేయుటకు ప్రజలలో అత్యధికసంఖ్యాకులంగీకరించుటలేదని నేను నిర్ధారణగా చెప్పగలను. పత్రికలవారు తెలుపగలిగిన వార్తల నన్నిటిని తమకు తెలుపుతూ వుండవలసనే ప్రజలందరున్ను కోరుతున్నారనుటకు నిర్ధారణయైన నిదర్శనములు చాలా హెచ్చుగానే వున్నాయి. ప్రజలకు వార్తలను తెలుపుటలో శక్తివంచన లేకుండా పనిచేయుటకు పత్రికలవారు సాధనములను కనగొనవలెననియే ప్రజలందరున్ను కోరుతున్నారు.

దీనిని సంపాదకులకు వదలవలెను

దొరతనంవారి మరతుల విషయంలో పత్రికలవారి ధృక్పథం యేరీతిగా వుండవలెను? అనేదే యిప్పుడు కలిగిన ప్రధాన సమస్య. పత్రికల గౌరవమునకు భంగకరమున్ను, పత్రికలు తమ బాధ్యతను గుర్తించి పనిచేయుటకు నిరోధకములున్ను అయిన మరతులకు పత్రికలవారెన్నడున్ను బుద్ధిపూర్వకముగా అంగీకరించరు. బొంబాయిలో జరగనున్న స్థాయిసంఘ సభకు రావలసిందని కోరుతూ కిర్చరుగారి కీమధ్యనే నేనొక తంతివార్తను పంపాను. ఆసభలో ఏవిషయమును గురించి ఆలోచిస్తారో దొరతనంవారు తెలియగోరుతున్నారు" అని కిర్చనరుగారు నాకు వ్రాశారు— "వార్తలను ముందుగా పరిశీలించవలెనన్న మరతును దొరతనంవారు వదలుకున్నయెడల యిప్పుడు దేశంలో యేర్పడిన విషమస్థితిచాలామట్టుకు తగ్గిపోతుంది. ఇప్పుడున్న పద్ధతి అనవసరము అసంతృప్తికరము క్రియాబహుళము పత్రికలవారికి దీనివల్ల అధికమైన మనస్తాపం కలుగుతూవున్నది. అల్లరులను గురించిన వార్తలకు అధికమైన ప్రాముఖ్యము నియ్యగూడదు. వీటిని తమకార్యసిద్ధికి వుపయోగించుకొనగూడదు" అని మాత్రమే దొరతనమువారు కోరుతున్నారుగాని నిజమైన వార్తలను కూడా ప్రకటించగూడదని దొరతనమువారు కోరడములేదు. దొరతనంవారు ఈ వార్తలను గురించి నిర్ధారణగా సూచనలను నిర్దిష్టపరిచిన యెడల సంపాదకులు వాటికి విరుద్ధంగా పనిచెయ్యరని నేను చెప్పగలను గనుక యీ విషయమును సంపాదకులకే వదలవలెను." అని నేను కిర్చనరుగారికి తెలియజేశాను.

"ఈసభలో పండిత కుంజ్రూగారు పత్రికల నిరోధములను తొలగించగోరుతూ వుపన్యాసించబడిన తీర్మానముపైని యీ సభలో జరిగిన చర్చకు సంబంధించిన విషయములన్నిటిని నేను రాష్ట్రీయప్రభుత్వముల కన్నిటికిన్ని పంపుతాను. దీనిని గురించి ఈ సభలో నిర్ధారణగా నే నేమీ వాగ్దానం చెయ్యలేను" అని స్టేటు కౌన్సిలులో టాటను హంగారు చెప్పారు. నాకు మల్లీ వారేమీ వ్రాయలేదు. స్టేటుకౌన్సిలులో పత్రికల నిరోధమును గురించి అధికమైన సమర్థతతో వాదించిన కుంజ్రూ, పి. ఎన్. సప్రూగార్లు మొదలైనవారికందరికిన్నీ మనము కృతజ్ఞతను తెలుపవలెను. ఈ విషయంలో వీరిటుపైని కూడా శ్రద్ధగా పనిచేస్తూనే వుంటారు. నీతిగతు లింకా చాలా అధ్వాన్నము శాకమునుపే రాజప్రతినిధి కార్యసంఘంలో సభ్యులుగా వున్న భారతీయులు కూడా యీ విషయంలో మిక్కిలి అధికమైన శ్రద్ధను చూపవలెనని నేను వారిని కోరుతున్నాను. ఇతరులు మనకు సహాయం చేసినను చేయకపోయినను సంపాదకులమైన మన మందరమున్ను కలసి ఆలోచించి యీ నిరోధములను తొలగించుటకు శక్తివంచనలేకుండా పనిచేస్తూనే వుండవలెను. ఇటువంటి కష్టసమయంలో కూడా మనము ప్రజల విషయంలో మన బాధ్యతలను సరిగా నెరవేరుస్తూనే వుండవలెను.

అధ్యక్షోపన్యాసం ముగియటంతోటే తీర్మానాలను తయారుచేయటానికిగాను మహాసభ విషయనిర్ణయసభగా మారింది. 5 గంటలసేపు చర్చ జరిగినతర్వాత ఈక్రింది తీర్మానం సభవారిచే ఏకగ్రీవంగా ఆమోదింపబడింది.

ప్రధాన తీర్మానము

"ఆగస్టు 8 తేది మొదలు కొనికేంద్ర ప్రభుత్వము, రాష్ట్ర ప్రభుత్వము, స్థానికాధికారులు పత్రికలపై విధించిన నిషేధములకు ఈసభవారు తమ తీవ్రమగు ఆక్షేపణను తెలుపుచున్నారు. కొత్త నిషేధాలను అమలులోనికి తేకపూర్వం పత్రికా సంపాదకులతో సంప్రతించి వారి సలహా పుచ్చుకోకపోవటం, భారత ప్రభుత్వంవారికి ఈ మహాసభ స్థాయిసంఘం వారికి జరిగిన ఢిల్లీ ఒడంబడికకు ప్రత్యక్షవిరుద్ధం.

"ఈ నిషేధాలైనా సంఖ్యలో గాని, స్వభావంలో గాని ఒక రాష్ట్రానికి మరో రాష్ట్రానికి సంబంధం లేదు; అందుచేత కార్యవిధానంలో ఐక్యతలేదు. అనేక సందర్భాల్లో ఈ నిషేధాలు ఢిల్లీ ఒడంబడికను భంగపరచటానికే కాకుండా, భారత స్వాతంత్ర్యాశయాన్ని క్రమమైన రాజకీయోద్యమాన్ని బలపరచునట్టి ప్రకటనలయొక్కా, రిపోర్టులయొక్కా ప్రచురణను ఆరికట్టటానికి కూడా ఈ నిషేధాలుపయోగించబడుతున్నవి. వాస్తవంగా జరిగిన వార్తలను అధికారులు సెన్సారు చేయటం కూడా ఈ సభవారు కనిపెట్టారు. ఇంతకంటె విపరీతం లేదు. నిర్బంధపరిశీలన, నిర్బంధ సలహాలవల్ల ప్రభుత్వోద్యోగులకు మొదటినుండి చివరవరకూ ప్రచురణ విషయంలోనే కాకుండా, జరిగిన వార్తలను నిషేధించటానికి కూడా పత్రికలపైన సంపూర్ణాధికారం యివ్వబడినట్లు అవుతుంది. ఢిల్లీ ఒడంబడికయందలి మరతులకున్నూ, ఈ రెండు సంవత్సరాలలో అమలులోకి తేబడినకార్యవిధానానికిన్నీ ఇప్పటికీ బద్ధులమేనని ఈసభవారు తమ అభిప్రాయం ప్రకటిస్తున్నారు.

పత్రికల బాధ్యత

ఈ క్రొత్త నిబంధనలయొక్క ఫలితంగానూ, వాటిని అమలుజరిపిన విధానంవల్లనూ అనేక పత్రికలు ప్రచురణ మానివేయటమూ, అణచివేయబడటమూ చూచి ఈ సభవారు దిగ్భ్రమచెందుతున్నారు. ప్రజలయెడల తమ విధులను నిర్వర్తించటం వార్తాపత్రికలకు కష్టసాధ్యంగా తోచటంవల్ల దేశంలో అశాంతి మరింత ఎక్కువవుతుంది; వదంతులకు గాలివార్తలకు మరింత బలం ఏర్పడుతుంది; వార్తాపత్రికలు నిలిపివేయబడటం నిర్బంధపరిపాలనకు నిదర్శనమని శత్రువు చేసే ప్రచారానికి దోహదం కలుగజేస్తుంది.

యుద్ధసమయంలో సైనప్పటికీ, ప్రజాక్షేమానికీ, పౌరహక్కులకూ సంరక్షణకర్తలుగా పత్రికలు తమ బాధ్యతలను వదులుకొనజాలవు. ప్రస్తుతస్థితిలో అనేక రాష్ట్రాల్లో శాసనసభలు రద్దయి వుండటంచేతనూ, అనేక నిషేధశాసనాలవల్ల ప్రజాభిప్రాయం స్వేచ్ఛగా ప్రకటించబడటానికి వీలులేనందునూ, పత్రికల బాధ్యత మరింత ఎక్కువైంది.

పూర్వపరిశీలన పోవాలి

1942 ఆగస్టు 8 వ తేదిని భారత ప్రభుత్వంవారు జారీచేసిన ఉత్తరువునున్నూ ఈ ఉత్తరువు కొన్నిరాష్ట్రాల్లో ఇంకా అమల్లో వున్నదీ- కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలవారు జారీచేసిన పూర్వ పరిశీలన (ప్రీ-సెన్సార్ షిప్) ఉత్తరువునున్నూ రద్దు చేసి, భారతరక్షణచట్టం 41(1) నిబంధన కింద కొత్త నిబంధనను అమలుజరిపినట్టయితే ప్రస్తుతం వుండే ఈ ఆగ్రహమూ, అసంతృప్తీ తగ్గిపోవునని ఈ సభవారు తలుస్తున్నారు. ఈ కొత్తనిబంధన XIX నెంబరు ప్రెస్ నోటీసు ననుసరించి యుండవచ్చును. ఆ నిబంధన ననుసరించి రోడ్లకూ, రైలు మార్గాలకూజరిగేఆటంకాలువగైరాయున్నూ, యుద్ధకార్యములు నిర్వర్తించు ఫాక్టరీలలో పనిభంగము, మొదలైన శత్రువుకు ఉపకరించే వార్తలను ప్రభుత్వంవారు అనుమతించినగాని పత్రికలలో ప్రచురించరాదనే పద్ధతిని అనుసరించవచ్చును.

ఏవిధమైన పూర్వ పరిశీలననుగాని ఈ మహాసభ ఆమోదించుటలేదు. ప్రజోద్యమాన్ని గురించిగాని, అల్లరులను గురించిగాని వార్తాపత్రికలు జరిగిన విషయాలను ముందు పరిశీలన లేకుండగానే ప్రచురించటానికి పత్రికలకు స్వేచ్ఛవుండాలి. అట్టి వార్తలను ప్రచురించేప్పుడు సంపాదకులు నిగ్రహంతో నడుచుకోటం అవసరం కూడాను. ప్రభుత్వంపైన కుట్రలకు ప్రజలను రెచ్చగొట్టునట్టిగాని, చట్టవిరుద్ధచర్యలను ప్రజలను పురికొల్పునట్టిగాని, పోలీసువారియొక్కగాని, సైనికులయొక్కగాని, ప్రభుత్వోద్యోగులయొక్కగాని చర్యలను అతిశయింపజేయునట్టిగాని, లేక వారి అధికారదుర్వినియోగాన్ని గురించి నిరాధారమైన ఆరోపణలను కల్పించునట్టిగాని, ఆందోళనను అశాంతిని యెక్కువ చేయునట్టిగాని వార్తలను ప్రచురించకుండా చూడవలెను. ఈ తీర్మానంలో సూచింపబడిన విధానానికి బుద్ధిపూర్వకంగా భంగంగా నడుచుకొను వార్తాపత్రికపైన రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్రీయ పత్రికా సలహాసంఘములతో నాలోచించి చర్యగైకొనవచ్చును.

విషయనిర్ణయసభ మహాసభగా మారినందుకు 'బాంబే క్రానికల్' సంపాదకులు శ్రీ యస్. ఏ. బ్రెల్వీగారు పై తీర్మానాన్ని మహాసభలో ఉపపాదించారు. స్టేట్సుమన్ సంపాదకులు స్టీఫెన్సుగారు బలపరిచారు. టైమ్సుఆఫ్ ఇండియా సంపాదకులు ఫ్రాన్సిస్‌లోగారూ, అమృతబజారు పత్రికా సంపాదకులు తుషార్ కాంతి ఘోష్‌గారూ, హిందూస్థాన్ టైమ్సు సంపాదకులు శ్రీ దేవదాసుగాంధీగార్లుకూడా తీర్మానాన్ని బలపరుస్తూ మాట్లాడారు.

శ్రీ బ్రెల్వీగారు తీర్మానాన్ని బలపరుస్తూ, సభవారంతా ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించవలసిందిగా కోరారు. స్థాయిసంఘంలో ఇచ్చిపుచ్చుకొను వైఖరిని అవలంబించినందులకు సభ్యులను అభినందించారు. ప్రచురణ మానివేసిన పత్రికల కొరకుగానే ఈతీర్మానం ముఖ్యంగా చేయబడినదనీ, కాబట్టి ప్రభుత్వంవారి తీర్మానాన్ని అంగీకరించటంతోటే ప్రచురణ నిలిపివేసిన పత్రికల వారందరూ తిరిగి ప్రారంభిస్తారని తామాశిస్తున్నామన్నారు.

ఫ్రాన్సిస్ లోగారు మాట్లాడుతూ 'ఇలాంటివారితో వ్యవహారం పొసగదు' అని ప్రభుత్వంవారిచేత అనిపించుకోకుండా మహాసభ సహేతుకమైన వైఖరిని అవలంబించాలి అనిరి. సభవారి వైఖరి సహేతుకంగానే వుందని అంగీకరించిరి. బొంబయి ప్రభుత్వంవారికిన్నీ, బొంబయి ప్రెస్‌సలహా సంఘంవారికిన్నీ జరిగిన ఒడంబడికకున్నూ, ఈ తీర్మానంయొక్క చివరభాగానికిన్నీ భేదంలేకపోవటంచేత, భారత ప్రభుత్వం కూడా ఈ తీర్మానాన్ని ఆమోదించవచ్చునని ఆశించిరి.

శ్రీ దేవదాస్ గాంధిగారు తీర్మానాన్ని బలపరుస్తూ, ప్రభుత్వంవారు తీర్మానాన్ని ఆమోదించవచ్చునని లోగారు అతిజాగ్రత్తగా తెల్పిన అభిప్రాయంతో తాము ఏకీభవిస్తున్నామన్నారు. ప్రభుత్వంవారొకవేళ తీర్మానాన్ని ఆమోదించినా ఈకొత్తపద్ధతి ఏవిధంగా కొనసాగుతుందో కొన్నిరోజులు చూసిగాని స్వయంగా తాము తమ పత్రికను ప్రారంభించే వుద్దేశం లేదన్నారు. ప్రస్తుత పరిస్థితులు మారి, కొత్త పరిస్థితి దేశంలో ఏర్పడితేనే గాని పత్రికలను తిరిగి ప్రారంభించకూడదని నిలిపివేసిన పత్రికలవారు చాలామంది అభిప్రాయ పడుతూవున్నారనీ, పత్రికలకే గాక, దేశానికి కూడా తాము నిర్వర్తించవలసిన ధర్మం కద్దనీ చెప్పారు.

శ్రీ తుషార్ కాంతి ఘోష్‌గారు తీర్మానాన్ని బలపరుస్తూ ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించినందుకు సభ్యులను అభినందించారు. వార్తాపత్రికల ఐకమత్యానికి ఇది రుజువనిన్నీ, ప్రభుత్వంవారు దీనిని గుర్తించక పోలేరనీ అన్నారు.

సానుభూతితీర్మానాలు

శ్రీ మహాదేవ్ దేశాయి, విశ్వనాథ్ ప్రసాద్, సర్ సి. వై. చింతామణిగార్లు అకాలమరణములకు సభవారు తమ గాఢసంతాపాన్ని చెలిబుచ్చుతూ, వారి మరణములవల్ల పత్రికారచనకు కలిగిన అపారనష్టాన్ని పేర్కొంటూ, వారి బంధుమిత్రులకు తమ సానుభూతిని ప్రకటిస్తూ తీర్మానించారు.

ఢిల్లీ ఒడంబడిక

"ఢిల్లీ ఒడంబడికను అమలుజరిపే విషయంలో అనేకరాష్ట్రాల్లో కలిగిన చిక్కుల వల్లనూ, అన్ని రాష్ట్రాలలోనూ ఒక విధానం అవలంబించటం వాంఛనీయం కాబట్టిన్నీ, ఈ మహాసభ స్థాయిసంఘంతోనూ, కేంద్ర, రాష్ట్రీయ ప్రెస్ సలహాదారులతోనూ సంవత్సరానికి రెండుతూరులైనా సమావేశాలను ఏర్పాటు చేయవలసిందిగా భారతప్రభుత్వంవారికి శిఫార్సుచేస్తున్నారు. "తమ రాష్ట్రాల్లో వుండే వార్తాపత్రికలకు పోటీగా కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలవారు స్వంతపత్రికలను స్థాపించు ప్రయత్నాన్ని ఈసభవారు నిరసిస్తున్నారు."

ఆర్థర్ మూర్‌గారి ప్రశంస

"అ. భా. పత్రికా సంపాదకుల సంఘానికి శ్రీ ఆర్థర్ మూర్‌గారు చేసిన సేవలను ఈసభవారు కొనియాడుతున్నారు. ఈ మహాసభను ఏర్పాటు చేయటములో ఆర్థర్ మూరుగారు చాలా శ్రద్ధ వహించి పాటుపడ్డారు. గత 2 సం॥ల లోనూ మూర్‌గారి సలహాలున్నూ, వారి సహాయమున్నూ సభ కెంతగానో ఉపకరించినవి. మూర్‌గారు పత్రికా నిర్వహణనుంచి విరమించుకొన్నప్పటికీ అనేక సంవత్సరాలు సుఖంగానూ ప్రజోపయోగకరంగానూ జీవించవలెనని సభవారు ఆశిస్తున్నారు.

అహమ్మదాబాదు 'ప్రభాత్' ప్రచురణ ఆపుదల ఉత్తరువు

అహమ్మదాబాదు, అక్టోబరు 5:—

'ప్రభాత్' అనే దేశభాష దినపత్రిక సెప్టెంబరు 30 తేదీని ప్రచురించరాని నివేదికలను ప్రచురించినందుకు ఆపత్రిక నిక ప్రచురించరాదని బొంబయిప్రభుత్వంవారు ఇండియా డిఫెన్సురూల్సుక్రింద ఉత్తరువుచేసిరి.

గాంధీజయంతి

బందరులో 144 సెక్షను ఉల్లంఘన

(మా విలేఖరులవద్దనుండి)

బందరు, అక్టోబరు 4:—

శ్రీ మల్లెల శ్రీమన్నారాయణ, శ్రీ కొణకంచి నారాయణమూర్తిగార్లు ఈ రోజున (2-10-42 తేదీన) అమలులోనికివచ్చిన 144 సెక్షనును ఉల్లంఘించుచు కాంగ్రెసు జెండా గాంధిమహాత్ముని ఫోటో తీసుకొని రాబర్టుసన్‌పేటలో ఈ ఉదయం 10 గంటలకు ప్రజలు 144 సెక్షన్ ఉల్లంఘించి గాంధిజయంత్యుత్సవములు జరుపవలెనని హెచ్చరించుచూ నోటీసులు పంచిపెట్టగా ఇనుసదురు పోలీసువారు వారిద్దరిని అరెస్టుచేసిరి.

బందరు, అక్టోబరు 5:—

బందరులో 2-10-42 వ తేదీన అమలులోనికి వచ్చిన 144 సెక్షన్‌ను ఉల్లంఘించుటకు బందరులోని ఇంగ్లీషు పాలెములో నిన్న సాయంకాలము గాంధికిజై, మొదలగు కేకలిడుచూ శ్రీమతులు యర్నేని అమ్మతమ్మ (సూర్యనారాయణగారి భార్య) ఈలీలావతి (సుబ్రహ్మణ్యంగారి భార్య) ఈ రాధామనోహరమ్మ (సూర్యనారాయణగారి కుమార్తె) ఈ కస్తూరిబాయి (సుబ్రహ్మణ్యంగారి కుమార్తె) ఊరేగింపుచేయగా రాబర్టుసన్‌పేట పోలీసువారు అరెస్టుచేసిరి. శ్రీమతి లీలావతిగారివద్ద రెండు సంవత్సరముల పసిపిల్లకూడ యున్నది.

ముగ్గురు విద్యార్థుల నిరశనవ్రతము

చెన్నపురి, అక్టోబరు 6:—

మద్రాసు మెడికల్ కాలేజి విద్యార్థులు నేడుగూడా సమ్మె సాగించుచున్నారు. నిన్న కాలేజికి కొందరు స్త్రీ విద్యార్థులు హాజరవనుద్యమించినవారు హాజరుగాకుండా నుండుటకుగాను మెడికల్ కాలేజి విద్యార్థులు శ్రీ కె. వి. శంకర్, శ్రీ పి. కె. ఆర్. వారియర్, శ్రీ కె. ఆర్. గణేశ్ గారలు నిరశనవ్రతమును మెడికల్ కాలేజి స్త్రీల హాస్టలు దగ్గర ఘట్‌పట్‌లో ప్రారంభించిరి. నిన్నసాయంత్రం పోలీసులు వచ్చి వారిని అచ్చటనుండి పోవలసినదనియు, లేనిచో అరెస్టుచేయుదుమనియు అనగా, మిగిలినవారు మెడికల్ కాలేజి విద్యార్థుల హాస్టల్ కింగ్స్ ఘర్షుభవనమునకు నిన్నరాత్రి వారిని మార్చిరి. వారు నేడుగూడా నిరశనవ్రతమును సాగించుచునే యున్నారు. హాస్టలు చుట్టుపట్ల పోలీసు బందోబస్తు దండిగనున్నది.

స్టాన్లీ మెడికల్ కాలేజి

స్టాన్లీ మెడికల్ కాలేజివిద్

పెషావరుకోర్టుల పికెటింగు

—(*)—

బొంబయిలో బాంబులను పట్టుకొనిరి

ఉత్తరహిందూస్థానపరిస్థితి

పెషావరు, అక్టోబర్ 5:—

ఖుదైఖిద్మత్గార్లు రెడ్ యూనిఫారంలో వాలంటీరులు వచ్చి యీ ఉదయం 8 గంటలకు పెషావరు కోర్టుల ఆవరణము లన్నింటిలోను ప్రవేశించిన్నట్లద్వార పరిసరములందును పికెటింగుచేయు నుద్దేశముతో నిలచియుండిరి. వారిమధ్య కమిషనరుకోర్టువద్ద, సెషన్సు కోర్టువద్ద మాత్రమే పికెటింగు ఉంచబడెను. ఆప్రదేశమంతటనుపోలీసుకాపలాఉన్నారు. ఇంతవరకు అధికారులు జోక్యము కలుగచేసుకొనలేదు.

ఈ ఖుదైఖిద్మత్గార్లందరును నమకుమంజీ దగ్గరనుండి బయల్దేరివచ్చిరి. అక్కడ డా॥ ఖాన్ సాహెబు, ఖాజీఅతుల్లా, ఖాన్ ఆలీ గుల్ ఖాన్, అర్బాబు అబ్దుర్ రహీమాన్ యం. యల్. ఏ. గారలుండిరి.

బొంబయిలో బాంబులు

బొంబయి, అక్టోబర్ 5:—

నిన్న సాయంత్రం వాడీబందరులో ఒక గదిలో బాంబు బద్దలై ఒకరు చనిపోయిన తరువాత బద్దలుగాని దేశవాళీబాంబులను 21 ని సిటీ పోలీసువారు పట్టుకొనిరి. పోలీసువారింకను విచారణజేయుచున్నారు. పట్నం ఉత్తరభాగాన ఉన్న ఒక బట్టల మిల్లులోనిన్నసాయంత్రం ఒక పెద్దప్రేలుడు గల్గెను. ఒకరికి మిల్లుతో సంబంధం లేనివారికి బలమైన గాయాలు తగిలెను. అతడు చిచ్చు వస్తువులు తీసుకొని పోతుండగా అని మిల్లు ఆవరణంలో అతనిపద్దనే బద్దలైనట్లు తెలుస్తుంది. అతనిని ఆసుపత్రికి చేర్చిరి.

చర్చిగేటు రైలుస్టేషనుపద్ద బి. బి. సి. ఐ. రైయిను సెకండుక్లాసు పెట్టెలో ఒక బాంబు దొరికెను. అది బద్దలు కాకమునుపే పోలీసువారు దానిని తీసేసిరి. నేడు జెనరలు పోస్టాఫీసు వద్ద ఉత్తరాల పెట్టెలో చిచ్చుపదార్థాలు వేయటంవల్ల కొన్ని ఉత్తరాలు తగలబడ్డవి.

పట్నంలో ఊరేగింపులు జరిపినందుకు యింతవరకు మొత్తం 24 మందిని అరెస్టు చేసిరి.

సాముదాయిక జరిమానా

బొంబయి ప్రభుత్వంవారు కనరాజిల్లాలో నులవల్లి, మన్మేను గ్రామాలమీద 5 వేలు సాముదాయిక జరిమానా విధించిరి. మన్లీ ములు, సెమ్యాలు తరగతులవారు, ప్రభుత్వోద్యోగులు, పోలీసువారికి సహాయము చేసినవారలకు యీ జరిమానా వర్తించదని ప్రభుత్వ ప్రకటనలో గలదు.

ఏ. ఆర్. పి. స్టోరురూమునకు నిప్పు

పూనా, అక్టోబరు 5:—

పూనా నారోజీవాడియా కాలేజి ఆవరణలో ఉన్న ఏ. ఆర్. పి. స్టోరురూమునకు నిన్నరాత్రి యెవరో నిప్పంటించటంవల్ల లోపల సామానుకు చాలా నష్టం కలిగెను. మ్యునిసిపలు ఫైరుఇంజను వచ్చి నిప్పునార్పెను.

నిన్నరాత్రి పూనాదగ్గర హడప్సరులో ఉన్న ఇరిగేషనుశాఖ సబ్‌డివిజనలు ఆఫీసరు ఆఫీసుకు నిప్పంటించబడెను. లోపల సామానునష్టబడెను. నేడు కొందరు జర్మన్ మహారాజరోడ్డు మీదుగా ఊరేగింపు జరుపుచుండగా పోలీసువారు దానిని చెదరగొట్టి యేడుగురిని పట్టుకొనిరి.

అహమ్మదాబాదులో పోలీసుకాల్పులు

— అహమ్మదాబాదు, అక్టోబరు 5:—

ఈసాయంత్రం ధనసూత్రవీధిలో పోలీసువారిమీద రాళ్లురువ్వటంచేత పోలీసువారు తుపాకులు గాల్చిరి. ఒకరికి గాయములు తగిలెను. నాలుగు ఊరేగింపులు జరుగగా వాటిని పోలీసువారు చెదరగొట్టి పదముగ్గురను అరెస్టుచేసిరి.

కర్ఫ్యూఉత్తరువును ధనసూత్రం వీధి, కలుపూరులలో కొన్నిభాగాలకు వర్తించేట్లు ప్రకటించిరి.

ఐదుగురు మ్యునిసిపలు ఉద్యోగులు పనిమానినందున ఒక్కొక్కరికి ఆరుమాసాలు కఠినశిక్ష రెండువందలు జరిమానా అదిచెల్లించకున్న మరి మూడుమాసాలు శిక్ష విధించబడెను.

ఒకమిల్లుయేజెంటును ఇండియా డిఫెన్సు రూల్సుక్రింద అరెస్టుచేసిరి.

నేడు జిల్లాకోర్టు కాంపౌండులో చాలామంది పిల్లలు కోర్టుపని ప్రారంభం కాకపూర్వంచేరి అరచి గ్లాసు తలుపులను రాళ్లతో బద్దలుకొట్టి పోలీసులు వచ్చేలోపల పారిపోయిరి.

కలకత్తా పోస్టాఫీసులపై దాడి

కలకత్తా, అక్టోబరు 5:—

కొన్నిరోజులనుంచిన్నీ శాంతంగాఉన్న మీదట నేడు మళ్ళీ అల్లరులు ప్రారంభమైనవి. పట్నంలోని పోస్టుఆఫీసులమీద, పోస్టుబాక్సులమీద దాడి ప్రారంభించిరి. గర్వరరోడ్డులోని పోస్టాఫీసుకు దాదాపు పన్నెండువందమంది వచ్చి నిప్పుబెట్టిరి. ఒకదేశవాళి బాంబుగూడా పడేసి అది బద్దలైన హడావిడిలో కొంత రొఖంగూడా లూటీ చేసిరి. పోస్టాఫీసు రికార్డులుగూడా ఆ మంటలో తగలబడెను. త్వరలోనే పోలీసువారు మంటలను ఆర్పిరి. ఒకరికి కొద్ది గాయాలు తగలగా ఆసుపత్రి చేర్చిరి.

పాంబజారు పోస్టాఫీసు యెదురుగానున్న ఉత్తరాల పెట్టెలను తగులబెట్టప్రయత్నించినట్లు తెలిసినది. పోలీసువారు త్వరలో రావటంమూలాన్నా పెట్టెకు నష్టము కలగలేదు. లోపల ఉత్తరాలు కొన్ని తగలబడెను.

దనియా ఖలీ (హుగ్లీ) యూనియను బోర్డు రికార్డులు తగులబెట్టినట్లు తెలిసినది. టెలిఫోను తీగలను కత్తిరించినందున ఉత్తరపరాలో యేడ్గురను అరెస్టు చేసిరి. కొందిశికల మకాం తగలబెట్టినందుకు అయిదుగుర నరెస్టుచేసిరి.

మిడ్నాపూరుజిల్లాలో కాంగ్రెసు కమిటీలు తత్సంబంధమైన సంఘములు 24 ఇండియా క్రిమినలు లాసవరణ చట్టం కింద అక్రమ సంఘాలుగా ప్రకటింపబడెను.

ఉత్తర కలకత్తాలో భాగబజారులోని ఒక వీధిలోని లెటరుబాక్సుకు నిప్పంటించబడెను. పోలీసుల కీ విషయము తెలియగానే వెళ్లి నిప్పునార్పిరి. అప్పటికి సగం తగలబడిపోయెను.

డక్కాలో శాంతపరిస్థితి

డక్కాలో శాంత పరిస్థితి ఏర్పడుచున్నందువల్ల కొందరు పోలీసు సహాయమునకు దెప్పించిన మిలిటరీని పంపివేసిరి. ఇంకను పోలీసు కాపలా మాత్రం జరుగుతున్నది.

నిన్న రోవాయటు గ్రామంలో కొన్ని యిండ్లు సోదాచేసి యానియనుబోర్డు రికార్డు సామాను తగులబెట్టిన సందర్భంలో యిద్దరి నరెస్టుచేసిరి.

సం. రాష్ట్రపరిస్థితి

అలహాబాదు, అక్టోబర్ 5:—

నిన్నరాత్రి యిక్కడ స్కూలు బిల్డింగు తగులబెట్ట ప్రయత్నము జరిగెను. రాత్రి కాపలా మనిషి యింకా కొంత మంది జరక్కుండా చేసిరి. ఇద్దరు పిల్లలను అనుమానమీద అరెస్టుచేసిరి.

కాన్పూరులో అక్టోబరు 2 ని షేధపుటుత్తరువు నుల్లంఘించి ఊరేగింపు జరిపినందుకు అరెస్టు చేయబడిన 44 మంది విద్యార్థుల విచారణ జరిగెను. ఇందులో ముగ్గురుసర్దోషులని వదిలేసిరి. మరి ముగ్గురు ప్రథమనేరస్థులని వదిలేసిరి. 38 మందికి ఒక్కొక్కరికి 15 రూపాయల జరిమానావేసిరి. అదిచెల్లించగానే వారిని వదిలేసిరి.

కాశీ కమ్యూనిస్టుపార్టీ, కాశీ విద్యార్థుల ఫెడరేషనుఆఫీసులను యీఉదయం పోలీసువారు సోదాచేసి కొన్నికాగితాలు తీసుకొనిపోయిరి.

కాశీపట్నంలో నిన్న ఒకచోట టెలిఫోనుతీగలు కోసేసిరి. పోలీసువారు విచారణజేయుచున్నారు. ఇంకా యెవరిని అరెస్టుచేయలేదు.

అసాంరాష్ట్రం

అసెంబ్లీసభ్యుల అరెస్టు

గౌహతీ, అక్టో 3:—

అసాం అసెంబ్లీ కాంగ్రెసు సభ్యులు మరియిద్దరి నరెస్టు చేసిరి. ఇప్పటి వీరి మొత్తం 17 అయినది. అసాం అసెంబ్లీ కాంగ్రెసు పార్టీవారు 33 మంది గలరు. గౌహతీ సబ్‌డివిజనల్ కలెక్టరు ఆఫీసు పికెటు చేసినందుకు యిద్దరు విద్యార్థుల నరెస్టుచేయగా మేజస్ట్రీటు ఒక్కొక్కరికు మూడుమాసాలు కఠిన శిక్ష విధించిరి.

రోఖఖాటాహైస్కూలు భాగం తగులబెట్టబడెను. జందూరు బందిరిదొడ్డి పడగొట్టి పశువులను వదలివేసిరి.

డుబ్రీ రైలుస్టేషనులో కొంతభాగమును నిన్నరాత్రి తగులబెట్ట ప్రయత్నించిరి. తంతిగుట్టేయంత్రం దెబ్బతినెను. కొన్నిరికార్డులు తగలబడెను.

సిల్హెటు మహిళాసంఘం ప్రముఖ సభ్యురాలు స్నేహప్రవాదేవి సిల్హెటుజిల్లాసెషన్సు కోర్టులో ప్రవేశించి ఆగస్టు 31న జజ్జిస్థానమున గూర్చున్నందులకు కోర్టు ధిక్కారనేరమునకుగాను ఇం. పీ. కో. 451 సెక్షను కింద ఒకసంవత్సరం కఠినశిక్షవేసిరి. బిక్లాసు యిచ్చిరి.

సింధురాష్ట్రం

కరాచీ, అక్టోబరు 5:—

కరాచీ పట్నంలో రాంబోరు లైన్సు సబ్ పోస్టాఫీసు లెటరుబాక్సు కెవరో నిప్పంటించిరి. నిప్పు ఆర్పుయంత్రం వచ్చి ఆర్పివేసెను.

మీర్పూరుఖాసు రైలుస్టేషను రికార్డు రూమును తగులబెట్టవలెనని నిన్నరాత్రి ప్రయత్నం జరిగెను. గాని యెక్కువ నష్టం గలక్క ముసుపే నిప్పు నార్పిరి.

బీహారు రాష్ట్రం:

పాట్నా, అక్టోబరు 4:—

సెప్టెంబరు 29 న అల్లరులు ప్రారంభించిన మన్బూం జిల్లాలోను, సింగభూం, దర్భాంగా జిల్లాలో అక్కడక్కడ తీగలు కోయటం తప్ప రాష్ట్రంలో యితరత్ర శాంతంగా ఉన్నట్లు ప్రభుత్వంవారు ప్రకటించుచున్నారు.

బరాబజారు, బాన్బాను పోలీసుస్టేషన్లే గాక పోస్టాఫీసులను గూడా తగులబెట్టిరి. బరాబజారు పోస్టాఫీసులో అయిదుకందలు లూటీచేసిరి. బాండాను, బూరాపోలీసుస్టేషనులన్నచోట్ల రోడ్లుగూడా బద్దలుగొట్టిరి. వాటి మరమ్మతు జరుగుతున్నది. మిలిటరీ కాపలాబెట్టిరి.

దర్భాంగా జిల్లాలో 1506 రూపాయల రెండాలు సాదుదాయిక జరిమానా సమస్తిపూరు డివిజనులోను 308 రూ॥లు మధుబానులోను వసూలయ్యెను. (అ. ప్రె.)





మీరేం చేయాలంటే?

జెమినీ నందనార్ చిత్రంలో, ఇతర ముఖ్య విశేషాల్లోబాటు, పాటలుగూడా ఎక్కువ విశేషంగా అమరినాయి. ఆపాటలన్నీ చక్కని ఆరవపాటలే. చిత్రం చూసినతర్వాత చిత్రంలోని పాటలలో సంగీతం, సాహిత్యం, భావార్థం, యివి మూడు విశేషంగా నిండిఉన్న మూడు పాటలను ఏరి చూపించాలి. పిమ్మట, ఆ మూడు పాటలలోను ఏది ఎక్కువ గొప్పది, ఏది రెండవదిగా గొప్పది, ఏది దాని తర్వాతది అని ఆలోచించి, తీర్మానించి, వాటిని వరుసక్రమంగా జెమినీ నందనార్ బహుమతి కూపన్ కాగితముపైన వ్రాసి మీ ఊళ్లో ఏ థియేటరులో చిత్రం ప్రదర్శింపబడుతోందో ఆ థియేటరులో దీనికోసరం ప్రత్యేకంగా పెట్టి ఉంచిన పెట్టెలో వేయాలి.

గమనిక:—

చిత్రాన్ని చూసినవెంటనే, వ్రాసివేయాలనే నిర్బంధం లేదు. మీరు నిదానంగా, ఒకటికి నాలుగుసార్లు బాగా యోచించి కాకాలంటే బాగా తెలిసినవారితో కలిసి, ఆలోచించి, పిమ్మటనే వ్రాయవచ్చు.

సరియైన జవాబు ఏది?

ఈ జెమినీ నందనార్ చిత్రాన్ని తయారుచేసినవారు, పైన పేర్కొన్న మూడు అంశాలలో శ్రేష్ఠమైనవని తోచిన మూడు పాటలని తరగతివారీగా, వరుస క్రమంలో యేరి, సరియైన జవాబును ఒక కవరులో పెట్టి, సీలుచేసి, మద్రాసు యిండియన్ బ్యాంక్ హెడ్ ఆఫీసులో ఈ 1942 సం॥ సెప్టెంబరు 19-వ తేదీననే పెట్టినారు—ఆ జవాబు ప్రకారం సరిగా ఎవరు వ్రాస్తారో వారికే బహుమానం ఈయబడుతుంది. అయితే వరుసక్రమం మారితే బహుమానం యివ్వబడదు. చిత్రం తయారుచేసిన వారి జవాబే సరియైన జవాబని ఒప్పుకొనేవారు మాత్రమే ఈ పోటీలో ప్రవేశింపనర్హులు. ఒకదానికి పైగా సరియైన జవాబులు వచ్చే సందర్భంలో బహుమాన మొత్తం విభజింప బడుతుంది. అయినను, తమ బుద్ధి విశేషాన్ని బాగా వుపయోగించినవారే బహుమానం పొందగలరని మా నమ్మకం.

కూపన్ల పెట్టె:—

మీ ఊళ్లో, యే థియేటరులో ఈ చిత్రం ప్రదర్శింపబడుతుందో, ఆ థియేటరులో ఒక్కొక్క టిక్కెట్టుతో ఒక్కొక్క కూపను కూడా యిస్తారు. ఈ చిత్రం ప్రదర్శింపబడే ఆఖరురోజువరకు ఆ థియేటరులో ఒక తపాలాపెట్టెవంటి ఒకపెట్టె యుంచబడుతుంది. ఆపెట్టెలోనే మీ కూపన్లు వేయవలెను. ఒక్కరే ఎన్ని కూపనులనైనా వేయవచ్చును. చివరిరోజు రాగానే ఆ పెట్టెలోని కూపనులన్నియు మద్రాసుకు పంపబడును. కూపనులను తపాలాద్వారా పంపరాదు. అట్టివి ఒప్పుకొనబడవు. కూపనుల విషయంలోనూ లేక ఈ పోటీకి సంబంధించిన్నీ, వేరేవిధంగానూ ఉత్తరప్రత్యుత్తరాలు జరుపబడవు. మీ జవాబులను పైన పేర్కొనబడిన కూపనులోనే వ్రాయవలయును.

ముఖ్య గమనిక:—

ఒకవూళ్లో వుండేవారు మరియొకవూరికి పోయి అక్కడ చిత్రాన్ని చూసి, అక్కడిపెట్టెలో గూడా వేయవచ్చును.

పోటీ ముగింపు:—

జెమిని నందనార్ తమిళదేశంలో 100 వూళ్లలో ప్రదర్శింపబడి, ముగిసిన తరువాత, అన్ని వూళ్లనుండి వచ్చి చేరేకూపన్లు మద్రాసులోని జెమినీ స్టూడియోలో పరిశీలన కోసరం తీయబడును. పరిశీలన ముగిసిన పిదప, సరియైన జవాబును, బహుమతి పొందినవారి వూరి పేరును, విలాసం మొదలైన వివరణలూ దిన పత్రికల్లోనూ, ఆనందవికటన్, నారదర్ పత్రికల్లోను ప్రచురింప బడ్తాయి. ఈ పోటీకి సంబంధించిన యింకా యేవేని వివరాలు ప్రచురింపబడాలంటే, అవి ఆనందవికటన్‌లో ప్రచురిస్తాము.

పోటీ ఉద్దేశం:—

ఈ పోటీయొక్క ముఖ్యోద్దేశం దక్షిణ ఇండియాలో సంగీతాన్ని వ్యాప్తిచేయడమే. దాని మీరు వెచ్చించునదేమీ లేకుండా సునాయాసంగా బహుమానం రూ 10,000 లను పొందగల్గుతారు. ఈ పోటీలో స్త్రీలు, పురుషులు, పెద్దలు, పిన్నలు అందరూ పాల్గొనవచ్చును. ఎవరైతే, నిదానించి తమబుద్ధిని వుపయోగించి, జవాబును ఇస్తారో, అట్టివారు ఫలం పొందడం నిజం.

1942లో అత్యుత్తమ సంగీత చిత్రం

రసాయనములు

కాస్టిక్ సోడ, కాస్టిక్ పొటాష్, కోబాల్టు ఏసిటేట్, కోబాల్టు లెనోలీట్, హారతి కర్పూరముపొడి, కార్బన్ బ్లాక్, ఆయిల్ పెర్ఫ్యూమెంటు, మెంతాల్ క్రిస్టల్, శుద్ధ టర్పెన్ టైన్, రోజిన్, క్రీసోట్ ఆయిల్, టర్కీ రెడ్ ఆయిల్, డిస్ యిన్ ఫెక్ టెంట్సు, ఆంటిమని ఆక్సైడ్, సోప్ స్టోన్ పౌడర్ వగైరా దొరకును.

మీరు యింకోచోట కొనుటకు ముందు మావద్ద విచారించండి.

SWAIKA CHEMICAL & MINERAL CO., LTD.,
28A, POLLOCK STREET, CALCUTTA.
Phones—Cal. 6171—72 (2 lines). Telegram—"PADLOCK"

బెంగాల్ నాగపూర్ రైల్వే కంపెనీ, లిమిటెడ్.

(ఇంగ్లాండులో స్థాపితము.)

నోటీసు

పూజా శెలవు ప్రయాణము

రైళ్ల సర్వీసు తగ్గింపబడినదని ప్రజలకు జ్ఞాపకం చేయడమయినది.

పూజా శెలవులలో అదనం రైళ్లు నడుపబడవు. శెలవు దినములలో ప్రయాణము చేయుటకు సదుపాయములు చేయబడవు.

కాబట్టి పూజా శెలవులలో ప్రయాణము చేయుటకు స్థలము మితముగా నుండును.

తప్పనిసరియైననే గాని పూజా శెలవులలో, మీ శ్రేయానికే ప్రయాణము చేయకుడు.

కమ్మర్షియల్ ట్రాఫిక్ మానేజరు.

THERE IS A FINE JOB FOR

YOU IN THE

ROYAL INDIAN NAVY

Qualified men are needed in the following trades:

MECHANICAL ENGINEERING
RADIO ENGINEERING
ELECTRICAL ENGINEERING
JOINERY & SHIP CONSTRUCTION



Applicants should be between 18 to 30 years of age, of matriculation standard and should possess a Diploma or Certificate from a Technical Institute or College, or have served four years apprenticeship in an engineering firm or dockyard.

Apply to the nearest TECHNICAL RECRUITING OFFICE or write to: A.G. 2(b) RECRUITING DIRECTORATE, ADJUTANT GENERAL'S BRANCH, GENERAL HEAD QUARTERS, NEW DELHI.

T. 2952—Size 10"x2 cols. 1942

ఈశ్వర్సు

గనోక్వెల్ — అన్నిసెగలను తగ్గించును. 24 గంటలలో గుణము. పత్యంలేదు.

రత్నపురుషలేహ్యం — నూరుసంవత్సరములనుండి ప్రసిద్ధికెక్కినది. బలము, రక్తము, వీర్యవృద్ధిచేయును.

నకలు మందులు చూచి మోసపోకుడు. "ఈశ్వర్సు" మరువకుడు. అన్నిషాపులలో దొరకును.

ఈశ్వర ఫార్మసీ, పి. బి. 127, మద్రాసు.

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ కార్యదర్శి అరెస్టు

మార్కాపురంలో యిండ్లసోదాలు

ఆంధ్రదేశంలో అరెస్టులు—శిక్షలు

(మా విలేఖరులవద్దనుండి)

నంద్యాల, అక్టోబరు 4:— ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ కార్యదర్శి యగు శ్రీ చేగిరెడ్డి బాలరెడ్డిగారిని ఇండియా రక్షణ చట్టముక్రింద శుక్రవారం రాత్రి నంద్యాల అసిస్టెంటు పోలీసు సూపరింటెండెంటుగారు బోగోలు గ్రామమందు అరెస్టు చేసినన్నటి రాత్రియిచటికి దెచ్చియున్నారు.

బోగోలు గ్రామమందలి శ్రీయుత బాలిరెడ్డిగారి గృహమును, కంభంయందలి రైతు సంఘకార్యాలయమును పోలీసువారు సోదాజేసి, కొన్ని కాగితములను, ఫైలులను తీసికొనివెళ్లిరని తెలియుచున్నది.

మార్కాపురంలో అరెస్టులు

అక్టోబరు 3:— నిన్నటి సాయంకాలం స్థానిక సబ్ డివిజనల్ ఫస్టుక్లాసు మేజస్ట్రేటు శ్రీ యన్. కృష్ణస్వామి బి. ఏ., బి. యల్. గారు కంభం తాలూకా కమ్యూనిస్టులైన శ్రీ వి. రామశాస్త్రి, బి. శాయన్న గార్లు కంభంతాలూకా, ముండ్లపాడు గ్రామమందు ఊరేగింపు జరిపి బ్రిటిషు వ్యతిరేక కేకలు వేసిరని దేశరక్షణ చట్టం 38 (5) రూలు ప్రకారం రామశాస్త్రిగారికి ఆరు మాసములు శాయన్నగారికి 3 మాసములు కఠినశిక్షను విధించిరి. శాస్త్రి, శాయన్న గార్లను అల్లీపురమునకు గొంపోయెదరు.

ఈ సందర్భమున ముద్దాయిలు నేరము చేయలేదని రూ, ఫాసిస్టు వ్యతిరేక కేకలు వేసితిమి కాని బ్రిటిషు వ్యతిరేక కేకలు వేయలేదనియు దెల్పిరి:—

మార్కాపురంలో యిండ్లసోదాలు

స్థానిక పోలీసు సర్కిల్ యిన్స్పెక్టరు శ్రీ కె. మహానందిగారు స్థానిక సబ్ యిన్స్పెక్టరు రిజర్వు పోలీసుదళముతో నిన్నటి సాయంకాలము శ్రీ గోనుగుంట్ల అల్లూరయ్య గుప్త (తాలూకా కాంగ్రెస్ సంఘ కార్యదర్శులు) ఓ. వి. రమణయ్య (పత్రికావిలేఖరి) టి. నాగభూషణరావు (అడ్వొకేటు) గార్ల యిండ్లను సోదాచేసిరి. శ్రీ గోనుగుంట్ల అల్లూరయ్యగుప్తగారి యింటియందు కైతు భజనావళి పుస్తకమును యితర కాగితములను శ్రీ ఓ. వి. రమణయ్యగారియింట్లో మైమదర్ లాండ్ సీరీస్ సండే టయమ్స్ వారిచే ప్రచురింపబడినవై ఇండియా యీజ్ మిజరబుల్ అను యింగ్లీషు పుస్తకమును తీసుకొని వెళ్లిరి.

మొన్నటిసాయంకాలంస్థానికపోలీసువారు గుంటూరు ఆంధ్రక్రిస్టియన్ కళాశాలవిద్యార్థి శ్రీ టి. కేశవరావు(బి.ఏ. జూనియర్)గారిని దేశరక్షణచట్టం 129 రూలుక్రింద ఈ పుర హైస్కూలు విద్యార్థులను సమ్మెచేయుమని ప్రోత్సహించినాడని అనుమానించి అరెస్టు చేసిరి. శ్రీ కేశవరావు మాజీ పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ తురగా పూర్ణచంద్రరావుగారి కుమారులు.

నిన్నటి దినము స్థానిక సబు డివిజనల 1వ క్లాసు మేజస్ట్రేటు శ్రీ ఎన్. కృష్ణస్వామి బి. ఏ. బి. యల్. గారు శ్రీ కేశవరావుగారిని 10 దినములు రిమాండునందుంచుటకు ఉత్తరవొసంగిరి. పైలు పిటిషను విచారణనిమిత్తము వాయిదా వేసిరి.

ఏలూరులో శిక్షలు

అక్టోబరు 3:— పూళ్లు గ్రామములో గొడలపైని ఆక్షేపణీయము లగు వ్రాయుట వ్రాసిరన, శ్రీయుతులు భీమవరపు అప్పారావు, జన్ని అప్పలస్వామిగార్లు, ఏలూరు సబ్ డివిజనల్ మేజస్ట్రేటు రా॥ సా॥ బి పాపరాజుపంతులుగారిచే నిన్న విచారింపబడిరి. వీరిలో అప్పారావుగారికి 6 నెలల కఠిన శిక్షయున్ను, అప్పలస్వామిగారికి రు. 50, జుర్మానా చెల్లింపనిచో 4 మాసముల కఠినశిక్షయు విధించిరి.

కొరడాదెబ్బలశిక్ష అమలుచేయబడుట

గతవారంలో, కొవ్వూరు సబుడివిజనల్ మేజస్ట్రేటుగారిచే పెంటపాడులో పి. డబ్ల్యు. డి. సెక్షన్ ఆఫీసు తగలబెట్టుటకు యత్నించిరను నేరముక్రింద చెరి 2 సంవత్సరములు శిక్ష, 25 కొరడాదెబ్బలు శిక్ష విధింపబడిన టి. ముసలయ్య, జేతిరెడ్డి సత్యనారాయణగార్లచే జిల్లాకోర్టులో అప్పీలు దాఖలుచేయబడెను. జిల్లాజడ్జిగారు అప్పీలు పర్యవసానము తేలువరకు దెబ్బలశిక్ష నిలిపి యుంచవలసినదిగా ఉత్తర్వు లొసంగిరి. పై అప్పీలులో శ్రీయుతులు దిగవల్లి అప్పారావు, శ్రీ ఎస్. కే. కృష్ణాపతారంగార్లు పనిచేసిరి.

కాకినాడ

అక్టోబరు 4:— నిన్నటి రోజున కాకినాడ సబుకోర్టులోను, సబుకోర్టులోను ఆక్షేపణీయమగు కేకలు వేసినందుకు శ్రీ ఈయూణ్ణిపిరరాఘవాచార్యులు (గొల్లప్రోలు వాస్తవ్యులు) గారిని సబుజడ్జిగారి కంటె యింటుపై పోలీసువారు అరెస్టుచేసి నెం 1 రుటవున్ పోలీసుస్టేషనులో నుంచిరి.

శుక్రవారము అరెస్టు చేయబడిన శ్రీ ముట్టి సీతారామ శాస్త్రిగారిని సబు జెయిలులో రిమాండులో నుంచిరి.

టవున్ న్యూసెన్సు అక్టుక్రింద అరెస్టు చేయబడిన శ్రీ చివుకుల సుబ్రహ్మణ్యంగారిని కాకినాడ సబు మేజస్ట్రేటుగారుజామీనుపై విడుదల గావించిరి.

డాక్టరు కోరకొండ సుబ్బరాజుగారి అరెస్టు, కఠినశిక్ష

విశాఖపట్నం, అక్టోబరు 4:— మేజర్ కాల్విన్ ఐ. యమ్. యస్. (మద్రాసు)గారికి "క్విట్ ఇండియా" మొదలయిన విషయములతో ఒక ఉత్తరము వ్రాసిరని డిఫెన్సు ఆఫ్ ఇండియా రూల్సు 38 (5) క్రింద అనకాపల్లిలో సెప్టెంబరు 29 తేదీని పోలీసు సబుఇన్స్పెక్టరు యన్. వి. జగ్గారావుగారిచే అరెస్టుచేయబడి, విశాఖపట్నం సెంట్రలు జెయిలులో రిమాండులో నుండిన అనకాపల్లి వాస్తవ్యులు శ్రీయుత కోరకొండ సుబ్బరాజు బి. యస్. సి. (ఆనర్సు) యం. బి. బి. యస్ గారి కేసును స్థానిక సబ్ డివిజనల్ మేజిస్ట్రేటు శ్రీ యన్. యస్. రామయ్యగారు నిన్న విచారించి డిఫెన్సు ఆఫ్ ఇండియా రూల్సుక్రింద శ్రీ సుబ్బరాజుగారికి 6 మాసములు కఠిన శిక్షయున్ను, 200 రూపాయలు జరిమానాయున్ను, జరిమానా చెల్లించనిచో మరియొక రెండుమాసములు అదనపు కఠినశిక్షయున్ను విధించుచు తీర్పుచెప్పిరి. శ్రీ సుబ్బరాజుగారికి "బి" క్లాసు నొసంగిరి. పోలీసువారు నిన్నసాయంత్రం ప్యాసెంజరులో శ్రీ సుబ్బరాజుగారినిబళ్లారి జెయిలుకుతీసికొనిపోయిరి.

విడుదల కానానే అరెస్టు

నెల్లూరు, అక్టోబరు 5:— శ్రీ బొమ్మా శేషురెడ్డి, వేమూరి లక్ష్మయ్య, బత్తెన రామకృష్ణారెడ్డిగార్లను జిల్లా జడ్జిగారు జామీనుమీద వదిలిరి. తక్షణమే పోలీసువారు డిటెన్సరూల్సుక్రింద అరెస్టు చేసి కావలినుండి నెల్లూరుకు తీసుకొని వచ్చిరి.

బ్రిటిషు విధానము

(:)

నిజస్థితులకు సంబంధించియుండలేదు

అర్థర్ మూర్ నిరసనము

కలకత్తా, అక్టోబరు 5:— తన అభిప్రాయములను తిరిగి తెలుపవలసినదని పయనీర్ పత్రిక కోరిన కోర్కెకు ప్రత్యుత్తర మొసంగుచు ఆర్థర్ మూర్ గారు అసోసియేటెడ్ ప్రెస్ వారికి ఈక్రింది ప్రకటన గావించుచున్నారు:—

నా సూచనయందు పయనీరు పత్రిక నాకొనుచున్న శ్రద్ధకు సేనెంతయో సంతసించుచున్నాను. కాని సేనశ్యుత్సాహముతో నున్నానని చెప్పుమాటల కెన్నడు అంగీకరింపజాలను. కాట్లీగారికి ప్రస్తుతసమయమున నిరుత్సాహ మేర్పడి యున్నది. నా సలహాను ఆయన కోరెను. కాని నే నిచ్చిన సలహాను ఆయన పుచ్చుకొనక పోయెను. ప్రధాన ప్రతిబంధకముపై దృష్టి నిలుపుటకు బదులు ఆయన జిన్నాకు వ్రాసెను. జాతీయప్రభుత్వము నేర్పరుచుటకు భారతపార్టీలవా రంగీకరించినప్పటికి అధికారమును ప్రజల హస్తగతము చేయుటకు బ్రిటిష్ ప్రభుత్వము నిరాకరించుటయే ప్రధాన ప్రతిబంధకము, ఈ ప్రతిబంధకముపై దృష్టి కేంద్రీకరింపక జిన్నాగారికి వ్రాసినందువల్ల కాట్లీగారికి నిరాశే జనించినట్లు తలపడుచున్నను. అధికారము భారతీయుల హస్తగతము చేయు స్థితి రాదని ముందే చెప్పినప్పుడు, జిన్నాగారు తన రాజకీయ ప్రతిస్పర్ధులకు యేవైన సౌకర్యము లొసంగుట కెందు కంగీకరించును?

ఇటీవల ఎమెరీగారు గావించిన రెండు ప్రకటనలపై సర్వము ఆధారపడియున్నది. సెప్టెంబరు 11 తేదీన పార్లమెంటులో ఆయన యిట్లుచెప్పెను:—

"యుద్ధ సమయములో ఇండియా విధానముపై అధికారము బ్రిటిషు ప్రభుత్వము వారి చేతులలో నుంచుకొనుటకు బలీయమగు కారణములు కలవు."

భారతీయులందను ఏకమై కోర్కెలు కోరుచో బ్రిటెను కాదనజాలదు' అని భారత శాసనసభలో సర్ సుల్తాన్ అహమ్మదు గారు గావించియుండిన ప్రకటన విషయమై ప్రస్తావించుచు, 'బహుశః ఉత్పత్నము కాని స్థితిగతుల విషయమై సర్ సుల్తాన్ అహమ్మద్ గారు ప్రస్తావించుచుండిరనియు, ఒకవేళ అట్టి స్థితి ఉత్పన్నమైనను అధికారము భారతీయులకు సంక్రమింపజేయరనియు, రెండు రోజుల క్రిందట, అక్టోబరు 1 తేదీ నాడు, పార్లమెంటులో మాట్లాడుచు ఎమెరీగారు చెప్పిరి. 'అథవా ఏదైన ఒక జాతీయప్రభుత్వ మేర్పడుచో, అట్టిజాతీయ ప్రభుత్వము పార్లమెంటుకు బాధ్యత వహింపవలెను' అని ఎమెరీగారు చెప్పిరి. సర్ సుల్తాన్ అహమ్మద్ గారి ఉద్దేశ్యమిదియైనట్టికిని గాదు. ఇది స్వపరిపాలనమని బ్రిటిషు అధినివేశరాజ్యమేదియు చెప్పదు. పార్లమెంటు జోక్యమును ఏ అధినివేశము సహింపదు.

ఆసియా ఖండముపైనను, చీనాపైనను భారతదేశమునకు అభిమాన ముండదనియు, భారతదేశమునకుమ ఐరోపా ఖండమునకును సహజమగు సన్నిహిత్వ మేర్పడుననియు ఇప్పుడు ఎమెరీగారు చెప్పుచున్నారు. నిజస్థితుల నెంతమాత్రము గుర్తెరుంగని బ్రిటిషువిధానము జయప్రదమగు నవకాశములు లేవు. ఈరోజులలో ఇండియా విషయమై అనేక ఆశ్చర్యకరమగు విషయములను మనము వినుచుండుటచే, బ్రిటను విషయమైనేను నా అభిప్రాయములను తెలుపుచో యెవ్వరు అన్యథా తలంపకుందురుగాక!

ప్రస్తుత పార్లమెంటు 1935 సం॥ లో నెన్నుకొనబడెను. సంపూర్ణముగా భిన్నమగు సమస్యలపై నది ఎన్నుకొనబడెను. ఇట్టి పార్లమెంటు ఇండియా ప్రభుత్వముపై బాధ్యత వహించుటకు ఉత్తమ సంస్థయని ఎమెరీగారనుచున్నారు. కాని ఇది నిజమని ఏఇండియా మంత్రియు పార్లమెంటుకు నచ్చజెప్పజాలడని నా యుద్దేశ్యము. ఇప్పుడు జనరల్ ఎలెక్షను జరుగునో పార్లమెంటు స్వరూపమే సంపూర్ణముగా మారిపోవును.

క్రిప్సు సూచనలలో నిర్వచింపబడిన భవిష్యత్ రాజ్యాంగవిధానమునకు ప్రతిబంధకము లేకుండ, ఇప్పుడు నిజమైన అధికారమును ప్రజల హస్తగతము చేయుటకు బ్రిటిషు ప్రభుత్వము వారు అంగీకరించి, తన యిష్టము వచ్చిన వారితో జాతీయ ప్రభుత్వ మేర్పరుపవలెనని జిన్నాగారిని కోరుచో జిన్నాగారు అంగీకరింతురు. కాంగ్రెసువారు, హిందూమహాసభవారు తోడ్పడవలెనని ఆయనకోరును. ఆయనప్రయత్నము జయప్రదమగును. దేశములో అపరిమితమైన ఉత్సాహముకలుగును. చలికాలములో మనం జపానువారిని బర్మానుండి వెడలగొట్టి చీనా కురస్తా తెరిచెదము. కాని అధికారస్థానములలో సరియైనవారులేనిది యిదిసాధ్యము కాదు. విఫలము కావలెనను ఉద్దేశ్యముతో ప్రారంభించిన రాయబారము లెప్పుడైనను ఫలప్రదమగునా? మొదటినుండియు తాము చేసినదే సరియని బుజువు చేయుటకై ప్రారంభించిన రాయబారము లెన్నడైన జయప్రదమగునా? 3 సం॥ క్రితము ప్రధాని ఛేంబర్లేను యేర్పరచిన ఉపద్రవకరమైన సంప్రదాయమే ఇప్పటికిగూడ అనుసరింపబడుచుండుటవల్ల బ్రిటను చాల బలహీనమైపోవుచున్నది. తా నవలంబించిన పద్ధతులు నిరర్థకమైన తర్వాత గూడ ఛేంబర్ లీను గారిని ఉద్యోగములో నుండనిచ్చిరి. తానే ప్రజలను నడుపుటకు సరియైన వాడని చెప్పనిచ్చియించిరి. ఈ సంప్రదాయముసే యిప్పుడు గూడ అవలంబించుచున్నారు. (అ. ప్రె.)

అక్టోబరు 19-వ తేదీ

ఆంధ్రదేశంలో——పదకొండు కేంద్రాలలో——గొప్ప విడుదల!!

"తాళిగట్టాననే ధీమాకీతో పెండ్లాన్ని మగడు బానినగా చూడడం ఆగాలి. పతినేవే పరమావధిగా బెట్టుకొని అతివలు ఆత్మబలాన్ని పెంపొందింపజేసుకోవాలి. సంసారాలను కూలద్రోసి పడుపువృత్తితో పొట్టబోసుకొనే సానులు సాంఘికరంగంనుండి నిష్క్రమించాలి. అప్పుడే జాతీయజీవితక్షేత్రం ఆనందదేవతకు ఆస్థాన భూమవుతుంది."

—యీ సముజ్వల సందేశం రసవత్తరమైన సన్నివేశాలద్వారా యీ చిత్రంలో ఆంధ్ర ప్రజానీకానికి అందుతుంది.

:స్టూడియో:
జెమినీ

శ్రీ రాజరాజేశ్వరీవారి

సుమతి

డైరెక్టర్—కె. నాగభూషణం

విడుదల కేంద్రాలు :

బెజవాడ	—	శ్రీదుర్గాకళామందిరం
బందరు	—	బృందావన టాకీస్
గుంటూరు	—	బాంబే టాకీస్
తెనాలి	—	శ్రీసత్యనారాయణ టాకీస్
రాజమండ్రి	—	జయా టాకీస్
కాకినాడ	—	క్రౌన్ టాకీస్
ఏలూరు	—	శ్రీరామకృష్ణ టాకీస్
విజయనగరం	—	శ్రీకృష్ణ సినిమా
సికింద్రాబాదు	—	రాజేశ్వరీ టాకీస్
నెల్లూరు	—	శ్రీవినాయక సినిమా
బెంగుళూరు	—	సాగర్ టాకీస్

SOLE PROPRIETORS

SARASWATI TALKIES LIMITED.,

HEAD OFFICE :— BEZWADA.

BRANCH. — Gandhinagar, BANGALORE CITY.

Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street Madras.